1
నవతెలంగాణ
నల్లగొండ
గురువారం | జనవరి 04, 2024 | www.navatelangana.com

పోస్టల్ బాధితులకు న్యాయం జరిగేలా చూస్తాం: సీఐ



నవతెలంగాణ-నాగార్జునసాగర్

పోస్టల్ బాధ్యులకు న్యాయం జరిగే విధంగా చూస్తామని నాగార్జునసాగర్ సర్కిల్ సిఐ బీసన్న అన్నారు. బుధవారం నాగార్జునసాగర్ పైలాన్ కాలనీలోని పోస్ట్ ఆఫీస్‌లో సబ్ పోస్ట్ మాస్టర్ రామకృష్ణ చేతివాటం ప్రదర్శించి ఖాతాదారుల డబ్బులు మాయం చేయడంపై బాధితుల నుండి అందిన ఫిర్యాదు పై నాగార్జునసాగర్ సర్కిల్ సిఐ బీసన్న విచారణ చేపట్టారు. బుధవారం పైలాన్ పోస్ట్ ఆఫీస్ ను సందర్శించి ఖాతాల వివరాలను, రికార్డులను పరిశీలించి పోస్ట్ ఆఫీస్ సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. బాధితుల నుండి వివరాలను సేకరించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ పోస్టల్ లో జరిగిన అవకతవకలపై పూర్తిస్థాయి విచారణ చేపట్టి నివేదికను ఉన్నత అధికారులకు పంపించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఇది నిరంతర ప్రక్రియ: ఎమ్మెల్యే బీఎల్ఆర్



నవతెలంగాణ-దామరచర్ల

మండలంలోని కొత్తపేట తండా, కేతావత్ తండ, వీర్లపాలెం, తాళ్ళవీరప్ప గూడెం గ్రామాలలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో ఐదు గ్యారెంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో బుధవారం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ హామీలను అధికారంలోకి వచ్చిన 24 గంటలల్లోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ 10 లక్షల రూపాయలకు పెంపు వంటి రెండు గ్యారెంటీ లను అమలు చేయడం జరిగిందన్నారు. ఎవరైనా 6 లోపు దరఖాస్తు చేసుకోలేని వారు కూడా తరువాత దరఖాస్తు చేసుకోవచ్చని ఇది నిరంతర ప్రక్రియ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

సావిత్రిబాయి ఫూలే మహిళా లోకానికే ఆదర్శం

- వివక్షతలు లేని సమసమాజ స్థాపనే ఆమె అంతిమ ధ్యేయం
- నల్గొండ పట్టణంలో సావిత్రీబాయి పూలే విగ్రహం ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-నల్గొండ టౌన్

19వ శతాబ్దంలో పితృస్వామిక వ్యవస్థకు, పురుషాధిక్య సమాజానికి, వ్యతిరేకంగా ఉద్యమించిన ఈ దేశ తొలితరం మహిళా ఉద్యమకారిని సావిత్రిబాయి పూలే అని కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడగు నాగార్జున కొనియాడారు. సావిత్రిబాయి పూలే 193వ జయంతి సందర్భంగా బుధవారం స్థానిక నల్లగొండ పట్టణంలోని దొడ్డికోమురయ్య భవన్‌లో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలపట్ల వివక్షతలు రూపుమాపబడాలంటే విద్యయే పదునైనన ఆయుధమని భావించి ఈ దేశంలో మొట్టమొదటిసారిగా మహిళలకు విద్యను అందించడానికి శ్రీకారం చుట్టిన తొలితరం మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. మహిళల కోసం సుమారుగా 52 మహిళా పాఠశాలలను ఏర్పాటు చేసి విద్యను బోధిస్తున్న క్రమంలో ఆధిపత్య బ్రాహ్మణీయ శక్తులు అనేక రకాలుగా సావిత్రిబాయి పూలేని వేధించినప్పటికి వాటన్నింటిని ప్రతిఘటించి మహిళలను చైతన్యవంతం చేయడంలో క్రియాశీలక భూమిక పోషించిందన్నారు. సావిత్రిబాయి పూలే అందించిన స్ఫూర్తితో వివక్షతలు లేనటువంటి సమాజం కొరకు పోరాడుదాం అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, దబికారు మల్లేష్, సయ్యద్ ఖాసిం నారి ఐలయ్య, బండా శ్రీశైలం, ప్రభావతి, ఎండి సలీం, రమణారెడ్డి, రెమిడీ పరశురాములు, కోడి రెక్క మల్లన్న, బొట్టు శివకుమార్, రవీందర్, అంజి, మురళీధర్, వరలక్ష్మి, కొండ అనురాధ, కోడి రెక్క రాధిక, వరుణ, మంజుల, భూతం అరుణ, కొండ వెంకన్న పాల్గొన్నారు.


నల్గొండ టౌన్.

తొలితరం మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే: ఐద్వా జిల్లా కార్యదర్శి ప్రభావతి

తొలితరం మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఐద్వా కార్యాలయంలో సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభావతి మాట్లాడుతూ ఈ దేశంలో మొట్టమొదటి సారిగా మహిళలకు విద్యను అందించడానికి శ్రీకారం చుట్టిన తొలితరం మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. మహిళల కోసం సుమారుగా 52 మహిళా పాఠశాలలను ఏర్పాటు చేశారన్నారు. సావిత్రిబాయి పూలే అందించిన స్ఫూర్తితో వివక్షతలు లేనటువంటి సమాజం కొరకు పోరాడుదాం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు పోలేబోయిన వరలక్ష్మి, రాష్ట్ర కమిటీ సభ్యురాలు కొండ అనురాధ, జిట్టా సరోజ, జిల్లా సహాయ కార్యదర్శిలు చెనబోయిన నాగమణి, భూతం అరుణ కుమారి, జిల్లా కమిటీ సభ్యులు ఎస్కే సుల్తానా, శశికళ, లక్ష్మమ్మ, సైదమ్మ, భారతమ్మ రాధిక, చిలుకూరి వర్ణ, బొల్లెపల్లి మంజుల, పాల్గొన్నారు.

మిర్యాలగూడ:

చదువుల తల్లి సావిత్రి బాయి పూలే స్ఫూర్తితో విద్యార్థులు చదవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరుణాకర్ రెడ్డి కోరారు. బుధవారం బకాల్వాడిలో సావిత్రిబాయిపూలే 193వ జయంతిని ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయి పూలే వేషధారణలో 9వ తరగతికి చెందిన విద్యార్థిని ఈ వెన్నెల చేసిన అద్భుత ప్రసంగానికి అభినందించారు. ఈ కార్యక్రమంలో లీగల్ లిటరసీ ఇంచార్జ్ ప్రభాకర్, మహిళ ఉపాధ్యాయులు పుష్పలత, పద్మజ, నాగరాణి, అప్పమాంబ సైదమ్మ, ఝాన్సీ, అనిత, పద్మ, పద్మావతి లను సుష్మ అశ్విత ఉదయశ్రీ చరిష్మాలు పాల్గొన్నారు.

బీసీ యువజన సంఘం ఆధ్వర్యంలో..

సావిత్రిబాయి పూలే జయంతిని మిర్యాలగూడలో బీసీ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ సావిత్రిబాయి పూలే గొప్పతనం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్లపూడి శ్రీను, రాయించు నరసింహ , చిలకల మురళి, నరేష్, గంగాధర్, రామ్మోహన్, మమత, అరుణ, జ్యోతి, రేణుక తదితరులు పాల్గొన్నారు.


మిర్యాలగూడ..

కేఎస్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో..

కేఎస్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో యన్‌యస్‌యస్ యునిట్1,2 మరియు, మహిళా సాధికారిత విభాగం, రాజనీతి శాస్త్రం మరియు చరిత్ర విభాగం అధ్వర్యంలో సావిత్రీ బాయి పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. ఇంఛార్జి ప్రిన్సిపాల్ టి.వెంకట రమణ అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐ క్యూ ఏ సి కో ఆర్డినేటర్ ఈ రామ్ రెడ్డి యస్ యస్ యస్ యూనిట్ వన్ ప్రోగ్రామ్ ఆఫీసర్ యస్ కోటయ్య, యూనిట్ టు ప్రోగ్రామ్ ఆఫీసర్ జె.నరేందర్ రెడ్డి ,రాజనీతి శాస్త్రం ఉపన్యాసకురాలు యస్ సునంద, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో..

సావిత్రిబాయి పూలే జయంతిని ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఎస్టి ఎస్ఎంహెచ్ గర్ల్స్ హాస్టల్లో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కుర్ర సైదా నాయక్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు జగన్ నాయక్ నాయకులు శ్రీకాంత్, మోహన్, కార్తీక్, హారిక, సింధు, స్వాతి, ప్రసన్న, అనిత, శిరీష, హారిక, అనుష, పావని, మధు తదితరులు పాల్గొన్నారు.

నిడమనూరు:

19వ శతాబ్దంలో పితృస్వామిక వ్యవస్థకు పురుషాధిక్య సమాజానికి వ్యతిరేకంగా ఉద్యమించిన ఈ దేశ తొలితరం మహిళా ఉద్యమకారిని సావిత్రిబాయి పూలే అని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను, తెలంగాణ దళిత సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పోలేర రవి, బీసీ సంఘం జిల్లా నాయకులు పగిళ్ల శివ కొనియాడారు. బుధవారం మండల కేంద్రంలో సావిత్రిబాయి పూలే 193వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే అందించిన స్ఫూర్తితో భారతదేశంలో మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారన్నారు. సావిత్రిబాయి పూలే అందించిన స్ఫూర్తితో వివక్షతలు లేనటువంటి సమాజం కొరకు పోరాడుదాం అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు బిజిలి సుధాకర్, పగిళ్ల మహేష్, అశోక్ పరమేష్, వింజమూరి పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

చిట్యాలటౌన్:

సమాజంలో అసమానతల మీద అలుపెరుగని పోరాటం చేసి, మహిళా హక్కుల కోసం విశేష కృషి చేసిన సామాజిక ఉద్యమకారిని సావిత్రి బాయ్ పూలే అని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ అన్నారు. చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో బుధవారం నాడు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సావిత్రి బాయ్ పూలే జయంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు సావిత్రి బాయ్ పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అవిశెట్టి శంకరయ్య,మల్లం మహేష్, పార్టీ మండల రూరల్ కార్యదర్శి అరూరి శ్రీను, మండల నాయకులు నెలికంటి నర్సింహా,గ్రామ శాఖ కార్యదర్శి పంది నరేష్, నాతి వెంకట్రామయ్య అరూరి నర్సింహా, మేడి క్రిష్ణ, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.


నల్గొండ టౌన్..

జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాలలో..

జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చిట్యాల ఎస్ఐ రవికుమార్ విచ్చేసి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మాధవి, మధుమతి, రాధిక,రేవతి,ఇందిర, కవిత, సైదులు,శైలజ, వనజ,మంజుల, శిక్షణ ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో..

చిట్యాల పట్టణంలోని గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ బండి వీణ అనిల్ కుమార్ రెడ్డి, డైరెక్టర్ జూలకంటి వేణుగోపాల్ రెడ్డి, పాఠశాల ఏవో పోలా గోవర్ధన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నకిరేకల్:

సావిత్రిబాయి పూలే జయంతిని నకిరేకల్ ఎస్ఆర్ భవనంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఒంటెపాక కృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి రాచకొండ వెంకట్ గౌడ్, టౌన్ కార్యదర్శివంటిపాక వెంకటేశ్వర్లు, టౌన్ కమిటీ సభ్యులు సాగుంట్ల నరసింహ, కెవిపిఎస్ నాయకులు ఏర్పుల తాజేశ్వర్, ఆదిమల శ్రీనివాసు, ఒంటెపాక నాగార్జున పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలే జయంతి వేడుకల్లో చిరుమర్తి

సావిత్రిబాయి పూలే జయంతి వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్, నాయకులు డాక్టర్ నలగాటి ప్రసన్న రాజ్, జడ్పిటిసి తరాల బలరాం, నాయకులు పాల్గొన్నారు.

దామరచర్ల:

మొదటి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రి బాయ్ పూలే జయంతి వేడుకలను ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో దామరచర్లలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వీరన్న అజయ్, శ్రీకాంత్, దత్తు, అనిత, శిరీష తదితరులు పాల్గొన్నారు.


చిట్యాలటౌన్.

నాగార్జునసాగర్:

సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను నాగార్జునసాగర్ హిల్ కాలనీలోని బీసీ గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ రజనీకాంత్, ఏటిపి రమేష్, ఇతర మహిళా ఉపాధ్యాయులు విద్యార్థులతో కలసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడారు. సావిత్రిబాయి జీవితం సమాజానికి ఆదర్శప్రాయమన్నారు.

కొండమల్లేపల్లి:

సావిత్రిబాయి పూలేసేవలు మరువలేనివని కొండమల్లేపల్లి ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డిలు అన్నారు. బుధవారం కొండమల్లేపల్లి పట్టణంలోని స్థానిక ఎస్సీ గురుకుల పాఠశాలలో టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సావిత్రిబాయి పూలే జయంతి వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు నల్ల నరసింహ, మండల అధ్యక్షులు గనిమల్ల శ్రీరాములు, సంజీవ కుమార్, దేవకుమార్, ఇన్చార్జి ప్రిన్సిపల్ రమణమ్మ మహిళా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి:

మండలంలోని గోపాలాయిపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలల్లో సావిత్రిబాయిపూలే జయంతిని పురస్కరించుకొని బుధవారం యువజన సంఘాల సమఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మేడి హరికృష్ణ ఆధ్వర్యంలో 4వ తరగతి విద్యార్థులకు గురుకులం బుక్స్ పంపీణి చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు యు.వి.కె దుర్గ,, ఉపాధ్యాయులు అన్నపూర్ణ, తులసిభవాని రవికుమార్ యువజన నాయకులు లెనిన్, మహేష్, నాగరాజు పాల్గొన్నారు.

మిర్యాలగూడరూరల్:

చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతిని మిర్యాలగూడ పట్టణంలోని వినోబానగర్‌లో కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు రేమడాల పరుశురాములు కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కోడి రెక్క మల్లయ్యలు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో ఆడపిల్లలకు చదువు ఎందుకు అనే రోజుల్లో సావిత్రిబాయి పూలేని భర్త జ్యోతిరావు పూలే బడిపంతులమ్మగా చేయించడంతో మొదటి పంతులమ్మగా సావిత్రిబాయి పూలే ఇవాళ చదువుల తల్లిగా నిలబడదని అన్నారు. ఈ కార్యక్రమంలో మాల మానాడు జాతీయ నాయకులు ముండ్ల కాంతయ్య, ఎస్సీ ఎంప్లాయిస్ నాయకులు దళిత సంఘాల నాయకులు కోడిరెక్క శౌరి, తాళ్లపల్లి నాగయ్య, కోడిరెక్క రాజు, కోడిరెక్క నరసింహ, దున్న అచ్చాలు, దైద దేవయ్య, కోడిరెక్క చిన్నప్ప పాల్గొన్నారు.

రైతు, మార్కెటింగ్ శాఖ ఉద్యోగుల సంక్షేమానికి కృషి

ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ



రైతు, మార్కెటింగ్ శాఖ ఉద్యోగుల సంక్షేమానికి కృషి చేస్తానని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్అర్ అన్నారు. బుధవారం రాష్ట్ర మార్కెటింగ్ శాఖ టీఎన్జీఓల సంఘం ఆధ్వర్యంలో మిర్యాలగూడ మండలం వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఎమ్మెల్యే బిఎల్అర్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర వచ్చేలా చర్యలు తీసుకుంటామని, ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం నా వంతు కృషి చేస్తానన్నారు. రైతు ధాన్యానికి గిట్టుబాటు ధర రాకుంటే మార్కెట్ గోదాముల్లో ధాన్యంనిల్వ చేసుకుని 75 శాతం రుణ సౌకర్యం పథకం రైతుబంధు ఉందని, రైతులు సద్వినియోగం చేసుకునేలా రైతులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని మార్కెటింగ్ శాఖ టీఎన్ జీఓ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు చిలక నర్సింహారెడ్డి అన్నారు. మార్కెటింగ్ శాఖలో ఉద్యోగులకు 3 నెలలుగా వేతనాలు రాని పరిస్థితి ఏర్పడిందని, మెరుగు పర్చేందుకు చొరవ చూపాలని ఆయన అన్నారు. ఎమ్మెల్యే కానప్పుడు ధాన్యం అమ్ముకునేందుకు రైస్ మిల్లుల వద్ద పడిగాపులు పడ్డ రైతులకు అన్నం అందించిన బిఎల్అర్ రైతులకు మెలే చేస్తారని ఆయన అన్నారు. తొలుత బిఎల్అర్ ను మహారాజ టోపీ పెట్టి గజమాల, 200 నోటు బుక్కులతో సన్మానించారు. కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులూ ది స్కై లాబ్ నాయక్, దామరచర్ల ఎంపిపి డి నందిని రవితేజనాయక్, నాయకులు నాగునాయక్, టీఎన్ జీఓ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి ఎండి. ముక్రం, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మధుబాబు, మహేష్, స్థానిక మార్కెట్ కార్యదర్శి శ్రీధర్, సహాయ కార్యదర్శి సైదులు, గిరి, సిబ్బంది పురం రవిలు పాల్గొన్నారు.

చిన్నారులను ఆశీర్వదించిన ఎంపీపీ



నవతెలంగాణ-కొండమల్లేపల్లి

మండల పరిధిలోని విజయలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో గుమ్మడవెల్లి గ్రామానికి చెందిన బక్కతట్ల లింగం, సంధ్య పిల్లల నూతన పట్టు వస్త్రాంకరణ కార్యక్రమంలో బుధవారం కొండమల్లేపల్లి ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, గుమ్మడవెల్లి మాజీ ఎంపిటిసి బొడ్డుపల్లి సైదులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఉట్కూరు వేమన్ రెడ్డి, ఉప సర్పంచ్ గంధం సురేష్, మాజీ ఎంపీటీసీ ఇస్లావత్ శంకర్ నాయక్, సర్పంచ్ ఇస్లావత్ రాకేష్ నాయక్, బక్కతట్ల వెంకటయ్య, రామలింగం, ఎండి ఖదీర్, సేవ నాయక్, మహేందర్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

దైవచింతనతో మానసిక ప్రశాంతత

ఎమ్మెల్యే బాలు నాయక్

నవతెలంగాణ-గుడిపల్లి



దైవచింతనతో మానసిక ప్రశాంతత కలుగుతుందని, ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావనతో మెలగాలని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ అన్నారు. ఎమ్మెల్యేగా ఎన్నికై మొదటి సారి బుధవారం గుడిపల్లి మండలం కోదండపురం గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నియోజకవర్గంలో అసంపూర్తిగా మిగిలిన పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అలంపల్లి నర్సింహ్మా,జడ్పీఫోర్లీడర్ అలుగుబెల్లి శోభారాణి, పీఏసీఎస్ చైర్మన్ లు జాల నర్సింహ్మా రెడ్డి,డి.వేణుధర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వీరబోయిన ఎల్లయ్య యాదవ్ ఎంపీటీసీలు ఎ.వెంకటేశ్వర్ రెడ్డి,వై.మధుసూదన్ రెడ్డి, నక్క రాములు,నారాయణ, సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు కుక్కల గోవర్ధన్ రెడ్డి, అర్వపల్లి నరసింహ,జి.వెంకటేశ్వర రెడ్డి,పి. హనుమారెడ్డి ,పాండు నాయక్, కుశలయ్య, యువ నాయకులు రాకేష్ రెడ్డి,కె.జయంత్ రెడ్డి, నేనావత్ లక్ష్మణ్ నాయక్,బి. గోవింద్ యాదవ్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వేముల వీరేశంకు సన్మానం



నవతెలంగాణ-చిట్యాలటౌన్

ప్రముఖ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మెడిశెట్టి ఉమాశంకర్ ఆధ్వర్యంలో చిట్యాల పట్టణానికి చెందిన పలువురు ఆర్య వైశ్యులు బుధవారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంను నకిరేకల్‌లోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడిశెట్టి ఉమాశంకర్, గజ్జల భాస్కర్, మిర్యాల జగన్నాథం, సత్యనారాయణ, కలకుంట్ల రవి, ఇమ్మడి వెంకటేశ్వర్లు, రంగా కోటిలింగం, ప్రొద్దుటూరు జయశంకర్, రంగా వీరయ్య, ఉప్పల విజయకుమార్, ఇమ్మడి వెంకన్న, కంచర్ల ఈశ్వరయ్య, కాచం రమేష్, ప్రొద్దుటూరు రాజా శంకర్ పాల్గొన్నారు.

క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి: ఎమ్మెల్యే



నవతెలంగాణ-దేవరకొండ

క్రీడలు స్నేహభావని పెంపొందిస్తాయని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ అన్నారు. బుధవారం దేవరకొండ మండలం మైనంపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న కొర్ర రమేష్ నాయక్ స్మారక నియోజకవర్గ స్థాయి క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించారు.ఆయన వెంట ఎంపీపీ నల్లగాసు జానీ యాదవ్,పీసీసీ సభ్యులు మరియు టోర్నమెంట్ స్పాన్సర్ జాలే నర్సింహారెడ్డి,పీసీసీ రాష్ట్ర నాయకులు సిరాజ్ ఖాన్, డాక్టర్ వేణుధర్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య గౌడ్, మైనంపల్లి ఎంపీటీసీ కొర్ర గౌతమి-రాంసింగ్ నాయక్,సర్పంచ్ దిప్ల నాయక్,మాజీ ఎంపీటీసీ సీత్య నాయక్, అంబటోనీ గూడెం సర్పంచ్ మాచర్ల అంజయ్య, ఉప సర్పంచులు వెంకట్, చిన్న నాయక్ యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొర్ర రాంసింగ్ నాయక్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, ఎంపీటీసీ బిక్కు నాయక్, నిర్వాహకులు విజయ్, తిరుపతి, రాంజీ, సంతోష్, నరేష్, సుమన్, నగేష్ కుమార్, నవీన్, చందు, చందర్ పాల్గొన్నారు.

6 గ్యారెంటీలను సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-చిట్యాలటౌన్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఆరు గ్యారంటీలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి అన్నారు. చిట్యాల మండలంలోని వనిపాకల గ్రామంలో బుధవారం అభయహస్తం దరఖాస్తుల స్వీకరణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చిట్యాల తహసిల్దార్ దశరథ నాయక్, సర్పంచ్ మేడి లింగమ్మ, ఎంపీటీసీ ఏళ్ల ప్రభావతి పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్ల బిక్షాటన



నవతెలంగాణ-నల్గొండ టౌన్

నల్లగొండ పట్టణంలో ఆటో డ్రైవర్లు బుధవారం ఆందోళన చేపట్టి బిక్షాటన నిర్వహించారు. ఎన్నికల హామీల్లో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం రెండు గ్యారంటీలను అమలు చేసిన విషయం తెలిసిందే. అయితే ఈ పథకాల నుండి మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం (మహాలక్ష్మి) పథకాన్ని తొలగించాలని, దానివల్ల తమ జీవనాధారం కోల్పోతామని టిఎటియు రాష్ట్ర అధ్యక్షులు వేముల మారయ్య అన్నారు. ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లు అంతా ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటోలనే నమ్ముకుని తాము బ్రతుకుబండిని లాగుతున్నామన్నారు. మహిళలకు ఉచిత ప్రయాణం అనేది వెంటనే తొలగించాలని, నాలుగైదు రోజులల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తొలగించకపోతే తాము తమ కుటుంబాలతో రోడ్డు పైకి వచ్చి బిక్షాటన చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నాజర్, అసెంబ్లీ కన్వీనర్ యాదగిరి గౌడ్, రవి, చరణ్, వెంకన్న పాల్గొన్నారు.

పారదర్శకంగా అమలు చేస్తాం



నవతెలంగాణ-కేతపల్లి

తమ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలను వంద రోజుల్లో పారదర్శకంగా అమలు చేస్తామని నకరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. కేతేపల్లి మండలంలోని కొర్లపాడు, ఇనుపాముల గ్రామాలలో బుధవారం ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా గ్రామ సభలను ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలలో ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ గ్రామాలలో అర్హులైన నిరుపేదలకు 6 గ్యారంటీల సంక్షేమ పథకాలను కచ్చితంగా అందజేసేందుకు తమ పార్టీ ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. ఈ కార్యక్రమాలలో ఎంపీపీ పెరుమల శేఖర్ పిఎసిఎస్ చైర్మన్ బోల్ల వెంకట్రెడ్డి తాసిల్దార్ ఎస్ మధుసూదన్ రెడ్డి ఎంపీడీవో వై హరికృష్ణ వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు ఉద్యోగులు ఆయా గ్రామాల సర్పంచులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మట్టిరోడ్డు నిర్మాణపనులను ప్రారంభించిన ఎంపీపీ



నవతెలంగాణ-కొండమల్లేపల్లి

వ ం ట్టి ం ో ఢ ్ ఢ నిర్మాణపనులు ప్రారంభించిన ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డిలకు బుధవారం గుర్రం తండా బియ్యం కుంట గ్రామస్తులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కోర్రోని తండా, డీయ్యం కుంట గ్రామాలకు రోడ్డు మార్గం సక్రమంగా లేక రైతులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నాడంతో ఇట్టి విషయంపై ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డిల దృష్టికి తీసుకెళ్లగా వీరు వెంటనే స్పందించి తన సొంత నిధులతోటి మూడు కిలోమీటర్ల మేర మట్టి రోడ్డునిర్మాణ పనులకు కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. తమ గ్రామాలకు మంచినీటి సమస్యను సైతం పరిష్కరించారంటూ గ్రామస్తులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాము నాయక్, ఉపసర్పంచ్ లతా పాండు నాయక్, మాజీ సర్పంచ్ లాల్ సింగ్, గణేష్, బీమా, కొమ్యా మాన్సింగ్, లక్పతి, మోతియా, పాండు, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీలకతీతంగా ఆరు గ్యారెంటీలు అమలు



నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

నవతెలంగాణ-నకిరేకల్

పార్టీలకతీతంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేస్తోందని, తెలంగాణ సంపద ప్రతి కుటుంబానికి చెందాలనేదే ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. బుధవారం మండలంలోని కడపర్తి, పట్టణంలోని 1,2, 11, 20 వార్డులలో ప్రజాపాలన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆరు గ్యారెంటీలు ప్రతి కుటుంబానికి చెందేలా చూస్తామని, ప్రతి కుటుంబానికి లబ్ది చేకూర్చడమే లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బచుపల్లి శ్రీదేవి గంగాధర్ రావు, వైస్ ఎంపీపీ గొర్ల సరిత వీరయ్య, మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ మురారి శెట్టి ఉమారాణి కృష్ణమూర్తి, కౌన్సిలర్లు కందాల బిక్షం రెడ్డి, రాచకొండ సునీల్, చెవుగొని రాములమ్మ సైదులు తదితరులు పాల్గొన్నారు.

అతి సామాన్యుడిగా వెళ్లిన ఎమ్మెల్యే..

ఎమ్మెల్యే వేముల వీరేశం మరోసారి తన హూందతనాన్ని తగ్గించి అతి సామాన్యుడిగా వ్యవహరించాడు. బుధవారం నకిరేకల్ పట్టణంలో తన ఆధార్ కార్డు నవీకరణ కోసం నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని తహసిల్దార్ ఆఫీస్‌లో గల ఆధార్ కేంద్రానికి వెళ్ళారు. అప్పటికే అక్కడ ఉన్న ప్రజలు ఆధార్ నవీకరణ కోసం తాము పడుతున్న ఇబ్బందులను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే ఎమ్మెల్యే స్పందించి సంబంధిత జిల్లా ఆధార్ కేంద్ర అధికారితో మాట్లాడి, తను నవీకరణ చేయించుకోకుండానే వెనుదిరిగి సామాన్య ప్రజలకు ముందుగా అవకాశం కల్పించాడు. జిల్లా అధికారి తక్షణమే ఒక మొబైల్ ఆధారిత ఆధార్ సెంటర్‌ను తాత్కాలికంగా ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యేకు తెలిపారు.

వేముల వీరేశంను సన్మానించిన పాపిరెడ్డి..నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంను ట్రస్మా రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు, ఏవీఎం విద్యాసంస్థల అధినేత కందాల పాపిరెడ్డి బుధవారం ఘనంగా సన్మానించారు.

2
నవతెలంగాణ
సూర్యాపేట
గురువారం జనవరి 04. 2023 www.navatelangana.com

నేడు కోదాడ, హుజూర్‌నగర్ లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలపై సమావేశం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

కోదాడ, హుజూర్‌నగర్ లిఫ్ట్ ఇరిగేషన్ పథకాల సమస్యలపై గురువారం 11 గంటల 30 నిమిషాలకు హైదరాబాదులోని ఐడీసీ ముఖ్య కార్యాలయం మినిస్టర్ క్వార్టర్స్ వద్ద రోడ్ నెంబర్ 13 బంజారాహిల్స్‌లో లిఫ్ట్ ఇరిగేషన్ సమస్యలపై సమావేశం జరుగుతుందని పీఆర్ఓ వెంకట్‌రెడ్డి బుధవారం ప్రకటనలో పేర్కొన్నారు. సమావేశానికి భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ కుమార్‌రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి,ఐడీసీ అధికారులు హాజరవుతున్నారని తెలిపారు.ప్రస్తుతం నిర్వహణలో ఉన్న లిఫ్టుల సమస్యలు కొత్తగా ప్రతిపాదించ బోయే లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములపై సలహాలు, సూచనలు ఏమైనా చేయాలనుకుంటే కోదాడ,హుజూర్‌నగర్ నియోజకవర్గం నుండి ప్రజాప్రతినిధులు, రైతులు హాజరై వారి సలహాలు ఇవ్వొచ్చన్నారు.ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

మంత్రికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-తుంగతుర్తి



తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు బుధవారం హైదరాబాదులో రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలపై చర్చించినట్టు తెలిపారు.

జిల్లాలో ముమ్మరంగా సాగుతున్న ప్రజాపాలనా కార్యక్రమం

- ప్రజా పాలన కార్యక్రమంలో 1,72,000 దరఖాస్తులు
- కలెక్టర్ ఎస్. వెంకట్రావు

నవతెలంగాణ-నేరేడుచర్ల

ప్రజాపాలన కార్యక్రమంలో ప్రజల నుండి అపూర్వ స్పందన వస్తుందని జిల్లాలో ఇప్పటివరకు నిర్వహించిన నాలుగు రోజుల ప్రజాపాలన కార్యక్రమంలో సుమారుగా 1, 72,000 వేల దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని కలెక్టర్ ఎస్ వెంకట్రావు తెలిపారు. బుధవారం సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మున్సిపాలిటీలోని 11 వార్డు గ్రంధాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమంలో అభయహస్తం దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. జిల్లాలో ప్రజాపాలన కార్యక్రమం ముమ్మరంగా కొనసాగుతుందని ప్రజల నుండి స్పందన కనిపిస్తుందని అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని విజయవంతం చేస్తున్నారని కలెక్టర్ పేర్కొన్నారు. గ్రామ సభ జరుగు ప్రాంతాలలో దరఖాస్తులు అందజేయలేని వారు మరుసటి రోజు అందజేయవచ్చని అలాగే రేషన్ కార్డు లేని వారు కూడా తమ దరఖాస్తులను అందజేయవచ్చని తెలిపారు. ప్రజా పాలన కార్యక్రమంలో నిర్వహిస్తున్న రిజిస్టర్‌లను పరిశీలించారు. నమోదు చేస్తున్న పేర్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలెవరు ఆందోళన చందనవసరం లేదని ప్రతి ఒక్కరికి దరఖాస్తు అందజేయడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ పర్యటనలు కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ నీలిగొండ వెంకటేశ్వర్లు, తాసిల్దార్ సైదులు, 11వ వార్డ్ కౌన్సిలర్ బచ్చలకూరి ప్రకాష్,ఒకటో వార్డు రెండో వార్డ్ కౌన్సిలర్లు కొనతం చిన్న



వెంకట్‌రెడ్డి, రణపంగనాగయ్య,తాళ్ల సురేష్‌రెడ్డి, కొనతంరాంరెడ్డి, రాచకొండ అజయ్, ఆకార వెంకటేశ్వర్లు,కుంకు శ్రీను,గజ్జెల కోటేశ్వర్‌రావు, రామకృష్ణ, మున్సిపల్ మేనేజర్ అశోక్‌రెడ్డి, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

మంత్రాలయం బస్సును కొనసాగించాలి

- ఆపితే ఆపవచ్చు

నవతెలంగాణ-కోదాడరూరల్

కోదాడ నుండి మంత్రాలయం వెళ్లే బస్సును కొనసాగించాలని పలువురు ప్రయాణికులు కోరుతున్నారు. ఇటీవల మంత్రాలయం ఆర్టీసీ బస్సును అధికారులు ఆపివేస్తారని చర్చ జోరుగా జరుగుతుంది. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకంతో జోరుగా మహిళలు సెలవు రోజులలో ఖాళీ సమయాలలో దేవాలయాలు ఇతర ప్రదేశాలు చూడడానికి వెళుతున్నారు. ఇది మూన్నాళ్ల ముచ్చటగా మారే ప్రమాదం ఉంచి ఉంది. కోదాడలోని ఆర్టీసీ బస్టాండ్ నుండి మంత్రాలయంకు వెళ్లే బస్సుకు రద్దీకి సరిపోవడంలేదని, తెలంగాణ ఆంధ్రా రాష్ట్రం కలుపుతూ వెళ్లే బస్సు సుమారు 450 కిలోమీటర్లకు పైగా వెళ్లడంతో ఆర్థికభారంతో బస్సులు ఒకవేళ ఆపితే ఆపవచ్చని అధికారులు వెల్లడిస్తున్నారు.కోదాడ ఆర్టీసీ బస్టాండ్ నుండి ఉదయం 8 గంటలకు మంత్రాలయం బస్సు మొదలవుతుందని,రాత్రి వరకు మంత్రాలయం చేరుకుంటుంది.మరుసటి రోజు తెల్లవారుజామున బయలుదేరి రాత్రి వరకు కోదాడకు చేరుకుంటుందని అధికారులు తెలుపుతున్నారు. మంత్రాలయం బస్సు హుజూర్నగర్ మిర్యాలగూడ దేవరకొండ కర్నూలు మీదుగా మంత్రాలయం



చేరుకుంటుంది.మహాలక్ష్మి పథకంలో భాగంగా దూర భారం వెళ్లే బస్సులను ఆర్థిక భారం తగ్గించుకోవడానికి అధికారులు ఆపడానికి ప్రయత్నాలు షురూ చేస్తున్నట్లు ప్రయాణికులు వాపోతున్నారు.ఏది ఏమైనా గాని మంత్రాలయం వెళ్లే బస్సులు కొనసాగించాలి అనే డిమాండ్ రోజురోజుకీ పెరుగుతుంది. అధికారులు ఇప్పటికైనా విషయాన్ని పై అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి మంత్రాలయం బస్సులను యథావిధిగా కొనసాగించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

ఒకవేళ ఆపితే ఆపవచ్చు
ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీహర్ష

మంత్రాలయం వెళ్లే ఆర్టీసీ బస్సు రద్దీకి సరిపోకపోవడంతో, రెండు రాష్ట్రాల ఇంటర్ లాకింగ్ ఉండడం వలన బస్సును ఒకవేళ ఆపితే ఆపవచ్చు.అదేకాకుండా కోదాడ నుండి కర్నూలు వెళ్లే బస్సు కూడా ఉంది.

కోదాడ నుండి మంత్రాలయం వరకు నడిపే బస్ సర్వీసును కొనసాగించాలి
ఆవుల సతీష్, హుజూర్‌నగర్

కోదాడ నుండి మంత్రాలయం వరకు నడిపే బస్ సర్వీసును కొనసాగించాలి. ఇది ఎన్నో ఏండ్లుగా నడుపుతున్న సర్వీస్. ఈ ప్రాంతం నుండి మంత్రాలయం వెళ్లే వారికి ఎంతో సౌకర్యవంతంగా ఉండే సర్వీస్.ఎప్పుడు ఈ రూట్ లో ఈ బస్సు నిండా ప్రయాణికులు ఉంటారు. ఈ రూటు నష్టం వచ్చే రూట్ కూడా కాదు. కోదాడ నుండి మిర్యాలగూడ, దేవరకొండ, కర్నూలు ప్రాంతాలకు వెళ్లే వారికి కూడా అనువుగా ఉంటుంది. దీన్ని కొనసాగించాలి.



దస్తావేజు లేఖరుల సంఘం అధ్యక్షునిగా నక్క బాలుగౌడ్

నవతెలంగాణ-హుజూర్‌నగర్

హుజూర్‌నగర్ దస్తావేజు లేఖర్ల, స్టాంప్ వెండర్ల సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా నక్క బాలుగౌడ్ ఎన్నికయ్యారు కార్యాలయం ప్రాంగణంలో జరిగిన సంఘం ఎన్నికలలో బాలు గౌడ్ అధిక ఓట్లు సాధించి అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు.ఉపాధ్యక్షుడిగా పోతుల దయాకర్,గౌరవ అధ్యక్షులుగా అష్రఫ్ అలీ ,ఎస్కే జానీపాషా, ప్రధాన కార్యదర్శిగా షేక్ మీరా, కోశాధికారిగా కాల్వ వీరేష్,సహాయ కార్యదర్శిగా షాకీర్ లు ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు నక్క బాలుగౌడ్ మాట్లాడుతూ దస్తావేజు లేఖర్ల స్టాంప్ వెండర్ల సంక్షేమానికి సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు.సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన విధంగా ప్రభుత్వం ధరణి పోర్టల్ రద్దుచేసి పాత పద్దతిలో వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ ను జరిగేలా చూడాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దస్తావేజు లేఖరులు ఆకుల సురేష్, సయ్యద్ జావిద్ రజాక్‌బాబా,ఉదరి భద్రయ్య, ఎస్.కె జానీపాషా, నబి, నరేష్, మహమ్మద్ జానీపాషా, జడ శ్రీను తదితరులు పాల్గొన్నారు.



గాజుల అలంకరణలో పిల్లలమర్రి గోదాదేవి

నవతెలంగాణ-సూర్యాపేట రూరల్

సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని పిల్లలమర్రి శ్రీ లక్ష్మి చెన్నకేశస్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా బుధవారం విశేషపాశురం సందర్భంగా 1008 డజన్ల గాజులతో ఆలయ అర్చకులు ముదుంభై రఘువరన్ ఆచార్యులు ప్రత్యేక అలంకరణ చేశారు.ఈ సందర్భంగా అర్చకులు మాట్లాడుతూ ధనుర్మాసంలో విశేష పర్వదిన రోజులలో స్వామి అమ్మవార్లకు ప్రత్యేక అలంకరణ,పూజలు నిర్వహిస్తామన్నారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో మహిళ భక్తులు ముదుంభై సారిక,గవ్వ విజయలక్ష్మి,గవ్వ అహల్య,సువర్ణ,దేవరశెట్టి పద్మ, సంధ్యారాణి, రమాదేవి, అనసుర్య, ఐలమ్మ పాల్గొన్నారు.



విద్యారంగ పరిరక్షణ కోసం నిరంతరం పోరాడుతున్న యూటీఎఫ్

నవతెలంగాణ-తుంగతుర్తి

ఉపాధ్యాయుల సంక్షేమం కోసం, ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ కోసం,నిరంతరం కృషి చేస్తూ,సమస్యల పరిష్కారం కోసం,వివిధ రకాల ఉద్యమాలలో ఉపాధ్యాయవర్గాన్ని భాగస్వాములను చేసి పరిష్కారం చూపడంలో తెలంగాణ రాష్ట్రంలో ముందున్న ఉపాధ్యాయ ఉద్యమ సంస్థ తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ అని యూటీఎఫ్ మండల అధ్యక్షులు మల్లెపాక రవీందర్ అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఆసంఘం మండల శాఖ ఆధ్వర్యంలో నూతన సంవత్సర కాలమానిని,డైరీని, అదేవిధంగా ఈనెల 7న తిరుమలగిరి మండల కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్‌హాల్‌లో జరిగే సూర్యాపేట జిల్లా విస్తృత మహాసభల కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని తుంగతుర్తి కాంప్లెక్స్ హెచ్‌ఎం కొండగడుపుల యాకయ్యతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి ఉపాధ్యాయ,పాఠశాలల సమస్యలపై యూటీఎఫ్ చేస్తున్న కృషిని,మండల శాఖ పనితీరును అభినందించారు.అనంతరం ఆ సంఘం మండల అధ్యక్షులు మల్లెపాక రవీందర్,ప్రధాన కార్యదర్శి వేము రవీందర్‌రెడ్డి,జిల్లా కార్యదర్శి వెలుగు రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పదోన్నతులు బదిలీల ప్రక్రియపై త్వరగా నిర్ణయం తీసుకోవాలని, పేరుకుపోయిన పెండింగ్ బిల్లులను వెంటనే క్లియర్ చేయాలని,పీఎం శ్రీ కి ఎంపికైన పాఠశాలలకు గ్రాంట్లు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని,పాఠశాలలో స్కావెంజర్లను నియంవించాలని,విద్యాశాఖలో పేరుకుపోయిన అపరిష్కృత సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. అదేవిధంగా ఈనెల 7వ తేదీన తిరుమలగిరి మండలకేంద్రంలోని బాలాజీ ఫంక్షన్‌హాల్‌లో జరిగే జిల్లా కమిటీ విస్తృత సమావేశాలకు, జిల్లాలోని అన్ని రకాల పాఠశాలల యాజమాన్యాల ఉపాధ్యాయులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం చిత్తలూరి కళమ్మ,కృష్ణవేణి,హరిత,గణేష్, ఉప్పలయ్య,హరీష్,రాజు,నవీన్,ప్రసాద్, రవికుమార్,రమేష్, సూర్యప్రకాష్,శ్రీను,శ్రీనివాస్, వెంకటేశ్వర్లు,నరసింహులు తదితరులు పాల్గొన్నారు.





చదువుల సరస్వతి సావిత్రిబాయిపూలే

శ్రీకృష్ణ ట్రస్ట్ చైర్మెన్ ప్రముఖ వైద్యులు వూర రామ్మూర్తియాదవ్

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

మహిళల చదువుల సరస్వతి సావిత్రిబాయి పూలే అని శ్రీకృష్ణ ట్రస్ట్ చైర్మెన్, ప్రముఖ వైద్యులు డాక్టర్ వూర రామ్మూర్తి యాదవ్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సావిత్రిబాయిపూలే జయంతి సందర్భంగా శ్రీ లక్ష్మి వెంకటసాయి ఒకేషనల్ జూనియర్ కళాశాలలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ వీరబోయిన లింగయ్య యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ అమలు జరిగితేనే సావిత్రిబాయిపూలే ఆశయం నెరవేరుతుందని తెలిపారు. మహిళల్లో నూతన వ్యవస్థ కోసం తన ప్రాణాలు సైతం లెక్కచేయకుండా సమిష్టిగా పోరాటం చేసిన యోధురాలని కొనియాడారు. ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి ఉపాధ్యాయురాలు, పీడిత ప్రజల ముఖ్యంగా స్త్రీల విద్య అభివృద్ధి కోసం కృషిచేసిన తొలి తరం మహిళ అన్నారు.స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు గడుస్తున్నా గాని దేశ సంపద కొద్దిమంది చేతుల్లో మాత్రమే ఉన్నదని, అది పోవాలంటే బీసీలకు రిజర్వేషన్ సౌకర్యం ఎస్సీ, ఎస్టీలకు మాదిరిగా రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. దేశంలో సమన్యాయం జరగాలంటే మహిళల్లో అక్షరాస్యత శాతం పెరగాలన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మెన్ బాలాగౌడ్, బీసీ విద్యార్థి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పాలోజు మహేష్, చివ్వెంల మండల అధ్యక్షుడు పరసాల సాయి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సావిత్రిబాయిపూలే జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

నవతెలంగాణ-సూర్యాపేట



మహిళా హక్కుల కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయురాలు, సావిత్రిబాయిపూలే జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని టీఎస్జీవోస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దున్న శ్యామ్,కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోటగోపి అన్నారు. సావిత్రిబాయిపూలే జయంతి సందర్భంగా బుధవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని ఎస్సీ బాలికల ఎస్ఎంహెచ్ హాస్టల్ లో జరిగిన కార్యక్రమంలో ఆమె చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ మహిళల హక్కుల కోసం తన జీవితం మొత్తాన్ని త్యాగం చేసిన ఆదర్శమూర్తి సావిత్రిబాయిపూలే అన్నారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ వాణి జ్యోత్స్న, హాస్టల్ సిబ్బంది నసీమా, రమణ, జయమ్మ, సావిత్రమ్మ, ఈదమ్మ,విద్యార్థినులు అశ్విని, పూజిత,సౌజన్య రూప,రేణుక,శిరీష,స్రవంతి, యమున తదితరులు పాల్గొన్నారు.

యథేచ్ఛగా మట్టి తరలింపు

- రోడ్లు పాడవుతున్నాయంటూ టిప్పర్లను అడ్డుకున్న స్థానికులు

నవతెలంగాణ-ఆత్మకూర్ఎస్



మండలపరిధిలోని కందగట్ల గ్రామం నుండి పాతర్లపాడు వద్ద చేస్తున్న వెంచర్‌కు వారం రోజులుగా టిప్పర్లతో ఎలాంటి అనుమతులు లేకుండా యథేచ్ఛగా మట్టి తరలిస్తున్నారని, దాంతో రోడ్లు పాడవుతున్నాయంటూ బుధవారం గ్రామస్తులు టిప్పర్లను అడ్డుకున్నారు.కందగట్ల గ్రామ సమీపంలో ఇష్టానుసారంగా ఇష్టానుసారంగా సుమారు 40 టిప్పర్లపైగా మట్టిని పాతర్లపాడు క్రాస్ రోడ్ వద్ద చేస్తున్న వెంచర్కు మట్టి తరలిస్తున్నారు.భారీ టిప్పర్లు తిరగడంతో రోడ్లు పాడవుతున్నాయనీ ఆరోపించారు.వారం రోజుల కిందే చెప్పినప్పటికీ మట్టితోలకం ఆపకపోవడంతో స్థానికులు ఆగ్రహించి టిప్పర్లను నిలిపివేశారు. వెంటనే టిప్పర్లపై కేసు నమోదు చేయాలని స్థానికులు రెవెన్యూ అధికారులకు సమాచారమిచ్చి డిమాండ్ చేశారు.

మంత్రిని కలిసిన కేవల్ఎన్ ప్రసాద్

నవతెలంగాణ-కోదాడరూరల్



సెక్రటేరియట్‌లో భారీ నీటిపారుదల, సివిల్ సప్లై పౌరసరఫరాల శాఖ మాత్యులు ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డిని టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కోఆర్డినేటర్ కేవల్ఎన్ ప్రసాద్ మర్యాదపూర్వకంగా బుధవారం కలిశారు.ఈ సందర్భంగా మంత్రిని శాలువాతో సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.వారి వెంట పలువురు నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

ఇందిరాల జ్యోతికి రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు

నవతెలంగాణ-హుజూర్‌నగర్



సావిత్రిబాయిపూలే జయంతి సందర్భంగా రాష్ట్ర బీసీ మహిళా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో నిర్వహించిన కార్యక్రమంలో మండల పరిధిలోని లింగగిరి ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న ఇందిరాల జ్యోతికి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు శ్రీనివాసుల చేతన మీదుగా అందజేశారు.జ్యోతికి రాష్ట్ర స్థాయి అవార్డు రావడంతో లింగగిరిజడ్పీహెచ్ఎస్ కాంప్లెక్స్ చైర్మెన్ పెండెం శ్రీనివాస్,హెచ్ఎం సామల వెంకట్‌రెడ్డి,ధనలక్ష్మీ, వివిధ ఉపాధ్యాయ సంఘాలు అభినందనలు తెలిపారు.

టెలికాం అడ్వయిజరీ కమిటీ బోర్డు సభ్యునిగా తోట శేషు

నవతెలంగాణ-చింతలపాలెం



టెలికాం అడ్వయిజరీ కమిటీ బోర్డు సభ్యునిగా తోట శేషు నియామకం జరిగిందని జువెనైల్ జస్టిస్ బోర్డ్, జుడిషియల్ నల్గొండ మెంబర్ డాక్టర్ మోహన్‌రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలలో అత్యున్నతమైన టెలికాం అడ్వైజరీ కమిటీ బోర్డు మెంబర్ గాతోట శేషు నియామకం హర్షణీయమన్నారు.తెలంగాణ మలిదశ పోరాట ఉద్యమంలో అత్యంత క్రియాశీలకమైన పాత్ర నిర్వహించి, ఎంఎన్సి కంపెనీలో హెచ్ఆర్ మేనేజర్ గా తన ఉద్యోగాన్ని వదిలివేసి తెలంగాణ ఉద్యమ పోరాటంలో ఉమ్మడి నల్లగొండ జిల్లాలోనే తనదైనటువంటి చెరగని ముద్ర వేసినటువంటి వ్యక్తికి దక్కిన అరుదైన గౌరవమన్నారు.నాడు గుర్రంపోడు పోడు భూముల విషయంలో మా నిరుపేద గిరిజన రైతుల తరఫున పోరాడి 38 రోజులు జైలు జీవితం అనుభవించిన దాని గుర్తింపుగా నేడు ఈ పదవి వరించడం శుభపరిణామమన్నారు.ఈ సందర్భంగా ఆయన్ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పత్తిపాటి విజయ్, పల్లె సాయిబాబా, తెరాస మండల మైనార్టీ మండల అధ్యక్షులు రంజాన్, తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి ఎంపీ టికెట్ చెవిటివెంకన్న యాదవ్‌కు కేటాయించాలి

నవతెలంగాణ-తుంగతుర్తి



భువనగిరి పార్లమెంట్ టికెట్‌ను కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు చెవిటివెంకన్నయాదవ్‌కు కేటాయించాలని ఆ పార్టీ సీనియర్ నాయకుడు యామగాని భిక్షంగౌడ్ కోరారు.బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు.30ఏండ్లుగా మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డికి ప్రధాన అనుచరుడిగా ఉంటూ జిల్లాలో కాంగ్రెస్ బలోపేతానికి ఎనలేని కృషి చేశారన్నారు. జిల్లాలో నిత్యం ప్రజల మధ్య ఉంటూ కాంగ్రెస్ జెండాను మోస్తూ జిల్లాలో ఏ కార్యకర్తకు కష్టం వచ్చిన కంటికి రెప్పలా చూసుకుంటూ ప్రజా జీవితం కొనసాగిస్తున్న బీసీ బిడ్డ చెవిటి వెంకన్నయాదవ్‌కు భువనగిరి పార్లమెంట్ సీటు కేటాయించాలని కోరారు.ఈ సమావేశంలో యువజన కాంగ్రెస్ నాయకులు వేల్పుల మహేష్, కొండ వెంకన్నసగ్గం నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

కవ్వింపు చర్యలకు పాల్పడుతున్న కాంగ్రెస్

- మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

నవతెలంగాణ-సూర్యాపేట



అధికారంలోకి వచ్చినప్పటి నుండి తుంగతుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ నాయకులు కవ్వింపు చర్యలకు పాల్పడుతున్నారని తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిశోర్‌కుమార్ విమర్శించారు.జాజిరెడ్డిగూడెం మండలం కోమటిపల్లి గ్రామంలో కాంగ్రెస్ నాయకుల చేతిలో గాయపడిన నున్న మహేష్ ,తల్లి వీరమ్మ, సోదరుడు శ్రావణ్ లను బుధవారం స్థానిక ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో జెడ్పీ చైర్‌పర్సన్ గుజ్జదీపికాయుగంధర్‌రావుతో కలిసి అయన పరామర్శించి మాట్లాడారు. ఎవరు కూడా అధైర్యపడద్దన్నారు.బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. రక్తపు ఏరుల నుంచి గోదావరి జలాలతో ముందుకు తీసుకుపోతున్న తుంగతుర్తి నియోజకవర్గాన్ని మళ్లీ పూర్వపు ఫ్యాక్షన్ రాజకీయాలకు తెరలేపారని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో అర్వపల్లి జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్ పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలలో ఐదోతరగతి ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-సూర్యాపేట



ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 2024-2025 విద్యా సంవత్సరానికి గాను ఐదో తరగతి ప్రవేశాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు ఇమాంపేట గురుకుల పాఠశాల,కళాశాల ప్రిన్సిపల్ ఝాన్సీ రాణి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తులు చేసుకునే విద్యార్థులు ప్రభుత్వ లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో 2023- 2024 సంవత్సరంలో 4వ తరగతి చదువుతుండాలని పేర్కొన్నారు. విద్యార్థులకు ప్రవేశ పరీక్ష ఆబ్జెక్టివ్ పద్ధతిలో తెలుగు ఇంగ్లీష్ మీడియంలో నిర్వహిస్తారని తెలిపారు.అర్హులైన అభ్యర్థులు ప్రవేశ పరీక్షల్లో ప్రతిభ రిజర్వేషన్ ఆధారంగా సీటు కేటాయిస్తారని పేర్కొన్నారు. జనవరి 6వ తేదీ వరకు ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 11వ తేదీన నిర్వహిస్తారని తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
గురువారం | జనవరి 04. 2024 | www.navatelangana.com

సర్పంచుల పదవి కాలం పెంచాలి

- సుర్వి యాదయ్య గౌడ్

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్



సర్పంచుల పదవికాలం పెంచాలని కోరుతూ సర్పంచుల రాష్ట్ర అధ్యక్షులు సుర్వి యాదయ్యగౌడ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కొలను శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు గుర్రం కొండయ్య ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాద్ సచివాలయంలో పౌరస రఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మండల అధ్యక్షుడు మునగాల ప్రభాకర్ రెడ్డి , సంఘం రాష్ట్ర 'ఉపాధ్యక్షురాలు కవిత ,బొమ్మలరామారం మండల అధ్యక్షులు గణేష్ , బచ్చు రామకృష్ణ, లక్ష్మీనరసయ్య, అశోక్ నాయక్ పాల్గొన్నారు.

మిత్రుడు కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-తుర్కపల్లి



మండలంలోని తిరుమలాపూర్ గ్రామానికి చెందిన పబ్బోజు చంద్రమౌళి చారి అనారోగ్యంతో మృతి చెందగా ఆ కుటుంబానికి మిత్రులు అందరూ కలిసి 40 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.అనంతరం కుటుంబాన్ని పరామర్శించి బియ్యం అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు వంగ నారాయణరెడ్డి,మాజీ సర్పంచులు వంగ రాజిరెడ్డి, అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, ఉపసర్పంచ్ సముద్రాల వెంకటేష్, దొనికెన వెంకటేష్, వంగ దయాకర్ రెడ్డి, వేలిదే కనకరాజు, బచ్చు నాగరాజు ,ఆరే నరసింహులు, వడ్లబాల్ లింగం, తుర్కపల్లి చారి, గౌండ్ల సంతు, దుర్గయ్య ,బాలకృష్ణ ,వట్టిపల్లి కృష్ణ, కావలి రమేష్,కిషన్, హుస్సేన్, రత్నాల వెంకటేష్, మల్లేష్, పాల్గొన్నారు.

9,10న సీపీఐ(ఎం) జిల్లాస్థాయి శిక్షణా తరగతులు

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎమ్‌డి.జహంగీర్

నవతెలంగాణ-చౌటుప్పల్



ఈ నెల 9,10 తేదీల్లో చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని జయశ్రీ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించనున్న సీపీఐ(ఎం) జిల్లాస్థాయి శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎమ్‌డి.జహంగీర్ పిలుపునిచ్చారు. బుధవారం చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని కరపత్రాలను ఆ పార్టీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జహంగీర్ మాట్లాడుతూ రాజకీయాల్లో పెడధోరణులు, అవకాశవాదం, కార్పొరేట్ మాయాజాలం కమ్మేస్తున్న ఈ తరుణంలో అభ్యుదయ ఆలోచనలు, ప్రజా చైతన్యం బలపడాలని, ఈ కృషిలో భాగంగా జిల్లాస్థాయి శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని తెలిపారు. పదేళ్ల బీజేపీ పాలనలో సగటు జీవి బతుకు ఆగమైందని, కార్మికుల హక్కులు హరించబడుతున్నాయని, ప్రభుత్వరంగం ప్రశ్నార్థకంగా మారిందన్నారు. ధరల పెరుగుదల అదుపు తప్పిందని, కుల, మత రాజకీయాలు, కుమ్ములాటలు జరుగుతున్నాయన్నారు. పాఠ్యాంశంలోని పూర్వ చరిత్ర పాఠాలు కనుమరుగవు తున్నాయని, భారత రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నారన్నారు. మతోన్మాద రాజకీయ వ్యవస్థను నిలువరించాలని, ప్రగతిశీల శక్తులుగా ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. పాలకుల్లో నియంతృత్వ ఆలోచనలు బలపడితే ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదన్నారు. దీనిని అసెంబ్లీ ఎన్నికలు రుజువు చేశాయన్నారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా అనుకూల నిర్ణయాలతో ముందుకెళితే ప్రజలు స్వాగతిస్తారన్నారు. ఈ జిల్లాస్థాయి శిక్షణ తరగతుల్లో జిల్లావ్యాప్త సమస్యలు చర్చించి ప్రణాళిక రూపొందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి, ఎమ్‌డి.పాషా, అవ్వారు రామేశ్వరి, మున్సిపల్, మండలకార్యదర్శులు బండారు నర్సింహా, గంగదేవి సైదులు, మండలకార్యదర్శివర్గ సభ్యులు తడక మోహన్, రాగీరు కిష్టయ్య, బొజ్జ బాలయ్య, చీరిక సంజీవరెడ్డి, సీపీఐ(ఎం) మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ గోపగోని లక్ష్మణ్, నాయకులు ఉష్కాగుల రమేష్, అవ్వారు గోవర్ధన్, పల్లె మధుకృష్ణ, పొట్ట శ్రీనివాస్, బత్తుల లక్ష్మయ్య, దాసు, పల్లె శివకుమార్, బోదాసు వెంకటేశం, కొంతం శ్రీనివాస్‌రెడ్డి, బొజ్జ బాలయ్య, బొమ్మకంటి కృష్ణ, నెల్లికంటి నర్సింహా పాల్గొన్నారు.

12,13,14 తేదీల్లో గ్రామీణ స్థాయి క్రీడలు

- జిట్టా బాలకృష్ణారెడ్డి

నవతెలంగాణ-భువనగిరి



సంక్రాంతి పండుగ పురస్కరించుకొని ఈ నెల 12, 13 ,14 తేదీలలో భువనగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించే సంక్రాంతి సంబరాలలో గ్రామీణ జిల్లా స్థాయి క్రీడల్లో పాల్గొని విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమ నాయకులు జాతీయ యువజన అవార్డు గ్రహీత బాలకృష్ణారెడ్డి కోరారు. బుధవారం భువనగిరిలో జిట్టా బాలకృష్ణారెడ్డి పార్లమెంట్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు జనవరి 12 స్వామి వివేకానంద జయంతి జాతీయ యువజన దినోత్సవం పురస్కరించుకొని యువజన సంఘాల సమితి ఆధ్వర్యంలో జిట్టా బాలకృష్ణారెడ్డి జిట్టా రాధమ్మల ఫౌండేషన్ సహకారంతో సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కబడ్డీ, వాలీబాల్, ఖో ఖో,వ్యాసరచన, డ్రాయింగ్, క్యారం బోర్డు, గిల్లిదండ, పతంగుల పోటీ, రింగ్ బాల్, చదరంగం, తాడు బొంగరము, బెచ్చలాట తో పాటు ఇంటర్ విద్యార్థులకు యువత వ్యక్తిత్వం మీడియా ప్రభావం పై, డిగ్రీ విద్యార్థులకు సమాజ వికాసంలో విద్యా పాత్ర సవాలు అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహిళలకు ముగ్గుల పోటీలు, లెమన్ స్పూన్, స్కిప్పింగ్, మ్యూజికల్ చైర్స్, వనగండ్లు, తొక్కుడు బిల్ల, అష్ట చమ్మ పచ్చీసు ఆటలు తోపాటు గ్రామీణ క్రీడలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనేవారు జనవరి 10 బుధవారం సాయంత్రం ఐదు గంటల లోపు ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. నగదు బహుమతితో పాటు ప్రతి జట్టుకు వెయ్యి రూపాయల ప్రోత్సాహక బహుమతి అందిస్తున్నట్లు తెలిపారు. క్రీడాకారులకు భోజన వసతి సదుపాయాలు ఉంటాయన్నారు 16 ఏళ్లకు పైబడిన వారే ఈ పోటీలలో అర్హులని పేర్కొన్నారు. విజయవంతం చేయాలన్నారు ఈ విలేకరుల సమావేశంలో దాసరి శ్రీనివాస్, బెల్లీ చంద్రశేఖర్, పవన్, సంతోష్ పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్ల బిక్షాటన

నవతెలంగాణ -ఆలేరుటౌన్



కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలో భాగంగా మహాలక్ష్మి పథకంతో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ద్వారా ఉపాధి కోల్పోతున్న ఆటో డ్రైవర్లు టీఏటీయూ ఆటో యూనియన్ యాదాద్రి జిల్లా సెక్రెటరీ సంతోష్ గౌడ్, డ్రైవర్ల ఆటో సంఘాలు అధ్యర్యంలో బుధవారం స్థానిక బస్టాండు వద్ద మెయిన్ రోడ్ లో బిక్షాటన చేస్తూ నిరసన తెలిపారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్, పెరపు రాములు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. ఆటో డ్రైవర్ కుటుంబాలను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొరకొప్పుల అంజయ్య ,ఎండీ గౌస్, గజుల చంద్రయ్య ,ముప్పిడి మురళి, బెంజారం మల్లయ్య , శ్రీహరి విజయ్, ఉపేందర్, నర్సింహులు, బిక్షపతి, వెంకటేష్ పాల్గొన్నారు.

అయ్యప్ప స్వాములు ఇరుముడి కట్టు, శబరిమల యాత్ర

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్



యాదగిరిగుట్ట మండలం మాసాయిపేట బుధవారం, అయ్యప్ప స్వాములు రాజు గురుస్వామి, నరేష్ స్వామి, యేమాల ఎలేందర్ రెడ్డి స్వాముల ఆధ్వర్యంలో గ్రామంలోని ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించి, ఇరుముడి కట్టు, శబరిమల యాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు మహేందర్ స్వామి, శివ స్వామి, ప్రసాద్ ప్రసాద్ స్వామి, సంతోష్ స్వామి, శేఖర్ స్వామి, బాల రాజు స్వామి, సాయి స్వామి కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున తదితరులు పాల్గొన్నారు.

తంగడపల్లిలో అంతరాష్ట్ర క్రీడా పోటీలు

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్



చౌటుప్పల్ పట్టణంలో తంగడపల్లి డాక్టర్ ముస్కు మధుసూదన్ రెడ్డి క్రీడా కళాశాలలో అంతరాష్ట్ర పురుషుల క్రీడా పోటీలను మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ గోపాల్ రెడ్డి బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రొఫెసర్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ ముస్కు మధుసూదన్ రెడ్డి క్రీడా కళాశాల వసతులను చూసి సంతోషం వ్యక్తం చేశారు ఈ క్రీడా కళాశాలకు మరిన్ని క్రీడా కోర్సుల తోపాటు యోగ కోర్సులకు అనుమతికి సుముఖత తెలిపారు.క్రీడల ఆవశ్యకత గురించి గోపాల్ రెడ్డి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో మాత్మ గాంధీ యూనివర్సిటీ రిజిస్టర్ అల్వాల్ రవి స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ ఉపేందర్ కళాశాల వైస్ చైర్మన్ పెసరు శ్రీనివాసరెడ్డి కళాశాల మాజీ ప్రిన్సిపల్ సత్యనారా యణ రాజు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సంజయ్ కుమార్ సాహూ కార్యక్రమాన్ని విజయవంతంగా ముందుండి నడిపించారు.అనంతరం తొలి రోజు ఎంజి కాలేజీ మాతృశ్రీ డిగ్రీ కళాశాల మధ్య క్రికెట్ పోటీలు జరిగాయి.ఎంజియూ ఉపకులపతి ప్రొఫెసర్ గోపాల్ రెడ్డి టాస్ వేసి క్రికెట్ మ్యాచ్ ను ప్రారంభించారు.క్రికెట్ మ్యాచ్లను తంగడపల్లి గ్రామ ప్రజలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల బాల బాలికలు సందర్శించారు.

ఉపాధ్యాయుడిపై చర్యలు తీసుకోవాలని వినతి

నవతెలంగాణ-భువనగిరి



భువనగిరి పట్టణంలో బ్రిలియంట్ గ్రామర్ స్కూల్ లో విద్యార్థిని పట్ల అసభ్యకరమైన రీతిలో ప్రవర్తించిన ఉపాధ్యాయుడిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం పట్టణ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా విద్యాధికారి నారాయణ రెడ్డి కి భువనగిరి పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ సుధీర్ కృష్ణ కి భువనగిరి అసెంబ్లీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అవేస్ చిస్తీ పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పడిగెల ప్రదీప్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు .ఈకార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పుట్టా గిరీష్ కుమార్ గౌడ్ జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యదర్శి కాకునూరి మహేందర్ భువనగిరి అసెంబ్లీ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కొల్లూరి రాజు ,దాసరి మధు, నవీన్ ,వడిచర్ల శరత్ ,పట్నం ప్రణీత్, జంగిటి వరుణ్, బర్రె నరేందర్ ,క్రాంతి మహేందర్ ,ఉపేందర్ వెంకటేష్, ప్రమోద్ ,సందీప్, నరేష్, అఖిల్, సూరజ్, పడిగెల హరీష్ పాల్గొన్నారు.

దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి ఫూలే


చౌటుప్పల్...

నవతెలంగాణ భువనగిరి

భారత దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే అని ఐద్వా జిల్లా కోశాధికారి కల్లూరి నాగమణి కొనియాడారు. బుధవారం సావిత్రి బాయి పూలే 193 వ జయంతి కార్యక్రమాన్ని బుధవారం హౌసింగ్ బోర్డు కాలనీలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా హక్కుల కోసం సావిత్రి బాయి పూలే స్ఫూర్తితో పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపిచ్చారు.ఈ కార్యక్రమంలో మహిళా సంఘం నాయకులు కిరణ్మయి, కరుణ, అంజలి, సునీత ,లక్ష్మి ,మాధవి, హారిక ,మల్లీశ్వరి పుష్ప పాల్గొన్నారు.

స్థానిక చైతన్య జూనియర్ కళాశాలలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్ దళిత ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు బట్టు రామచంద్రయ్యపూలమాల లేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పీఎంసీ రాష్ట్ర కన్వీనర్ సిర్పంగా శివలింగం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్ మాదిగ కళాశాల ప్రిన్సిపాల్ మల్లేశం, నాయకులు ఇంజ మహేష్, గందమల్ల మనోజ్ మాదిగ విద్యార్థులు సంధ్య, యమిని, మంగ, సంతోషి, నర్మదా, నవనిత, నవీన్, మధు, సంతు, పూజ, నరేందర్ కుమార్, దయాకర్ సంపత్ లు పాల్గొన్నారు

సావిత్రిబాయి పూలే చిత్రపటానికి బీజేపీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు పివి శ్యాంసుందర్ రావు నివాళు లర్పించారు. మహిళా ఉపాధ్యాయులను శాలువా కప్పి ,మెమొంటోళ్ల అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నర్ల నర్సింగ్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు చంద మహేందర్ గుప్తా పిట్టల అశోక్ ఫ్లోర్ మాయదాశరథ జిల్లా సెక్రెటరీ రత్నపురం బలరాం జనగాం కవిత నరసింహ చారి ఒబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు డి లక్ష్మీనారాయణ గౌడ్ , జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు సుర్వి లావణ్య, వైజయంతి పట్టణ అధ్యక్షులు పాదరాజు ఉమా శంకర్రావు, పట్టణ ప్రధాన కార్యదర్శి ఉడత భాస్కర్ ,తదితరులు పాల్గొన్నారు.

స్థానిక పూలే విగ్రహం వద్ద ఓ బి సి మోర్చ ఆధ్వర్యంలో సావిత్రిబాయి చిత్రపటానికి మాజీ పార్లమెంట్ సభ్యులు బూర నర్సయ్య గౌడ్‌పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాల శ్రీనివాస్,జిల్లా ఓబీసీ అధ్యక్షులు డి లక్ష్మీనారాయణ గౌడ్, ఓబిసి పట్టణ అధ్యక్షులు తుమ్మల నాగేష్, ఫ్లోర్ మాయదాశరథ జిల్లా సెక్రెటరీ రత్నపురం బలరాం జనగాం కవిత నరసింహ చారి , నల్ల మాసు సుమా వెంకటేశ్వర్లు జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు సుర్వి లావణ్య, వైజయంతి పట్టణ అధ్యక్షులు పాదరాజు ఉమా శంకర్రావు, సుర్వి శ్రీనివాస్ పాల్గొన్నారు.

భువనగిరిరూరల్ : భారతదేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలు,స్త్రీల విముక్తికోసం,అహర్నిశలు శ్రమించిన గొప్ప సంఘసంస్కర్త, సావిత్రి భాయి పూలే 193వ జయంతి ఉత్సవాలు జిల్లా కేంద్రంలో డా బిఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో బీఎస్పీ జిల్లా అధ్యక్షులు కనుకుంట్ల పాండ,జిల్లా ఉపాధ్యక్షులు బాసాని మహేందర్,జిల్లాప్రధానకార్యర్శి గడ్డం వీరస్వామి,యాదాద్రిభువనగిరి జిల్లా కార్మికవిభాగం జిల్లా అధ్యక్షులు బొల్లెపల్లి అనిల్ కుమార్,భువనగిరి పట్టణ అధ్యక్షుడు బర్రె నగేష్, బీబీనగర్ మండల అధ్యక్షులు రాంపల్లి నర్సింగరావు, శివ, కుమార్, ప్రసాద్, సాయి, సాగర్, కార్తీక్‌లు పాల్గొన్నారు.

సంస్థాన్‌నారాయణపురం : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో సావిత్రీబాయిపూలే 193వ జయంతి వేడుకలు ఎన్‌ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాతేశ్వరీ, ప్రోగ్రాం ఆఫీసర్లు ముత్యాలు,మాధవి తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో బుధవారం ఐద్వా పట్టణకమిటీ ఆధ్వర్యంలో సావిత్రిబాయిపూలే 193వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయిపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం ఆ సంఘం జిల్లా అధ్యక్షురాలు అవ్వారు రామేశ్వరి మాట్లాడారు. పూలే మహిళా సాధికారితకు నిలువెత్తు రూపమన్నారు. ఆడపిల్లల చదువు కోసం కృషిచేసిన మహిళా మణిపూస సావిత్రిబాయిపూలే అన్నారు. 18 సంవత్సరాలకే బహుజనుల కోసం బడి ప్రారంభించారని తెలిపారు. స్త్రీలను చైతన్యపర్చడం కోసం 1852లో మహిళా మండలి పేరుతో సంఘాన్ని ప్రారంభించిందన్నారు. మూఢనమ్మకాలపై రాజీలేని పోరాటాలు చేసిందన్నారు. ఆధునిక కాలంలో మహిళ అన్ని రంగాల్లో ముందుకు రావడానికి కారణం పూలే అన్నారు. పూలే చేసిన పోరాటం మనకు స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా కమిటీ సభ్యులు జయమ్మ, శారద, యాదమ్మ, రేష్మ, అర్షియా, ఫర్హాత్ పాల్గొన్నారు.

చందన పాఠశాలలో...

చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని చందన పాఠశాలలో బుధవారం సావిత్రిబాయిపూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయిపూలే చిత్రపటానికి పాఠశాల ప్రిన్సిపాల్ అవ్వారు రామేశ్వరి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్వప్న, నర్మద, పద్మ, రేణుక, గీత, జగదీశ్వరి, కవిత, స్రవంతి పాల్గొన్నారు.

రామన్నపేట : మహిళలు చదువుకోవాలని చైతన్యం చేస్తూ మహిళలకు చదువు నేర్పిన మొదటి గురువు సావిత్రిబాయి పూలే మహిళా లోకానికి చైతన్య స్ఫూర్తి అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ. కనకసేన అన్నారు. మండలములోనీ కక్కిరేణి గ్రామంలో సావిత్రిబాయి పూలే 193 వ జయంతి వేడుకలను బుధవారం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, గ్రామంలోని ఎర్రగడ్డ సెంటర్ లో మహిళలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ. కనకసేన మాట్లాడుతూ విద్య ద్వారా సమాజంలో ఉన్న అసమానతలను చదును చేయాలని, 18వ శతాబ్దంలోనే మహాత్మ జ్యోతి రావుపూలే, సావిత్రీబాయి పూలే దంపతులు మొక్కవోని దీక్షతో కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గోపాల్ రెడ్డి, గణేష్, యోగితా బాలీ, భార్గవి, సామాజిక కార్యకర్త వేముల సైదులు, ఈదులకంటి శివకుమార్, నిమ్మనగోటి సైదులు, గ్రామ మహిళలు దుర్గమ్మ, పద్మ, అండాలు, లక్ష్మి వసంత, దేవయాని, అనసూర్య, సుభద్ర, ధనమ్మ నరసమ్మ, ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఆలేరుటౌన్ : విద్యావ్యవస్థ పటిష్టతకు సావిత్రిబాయి పూలే ఎంతో కృషి చేశారని పీఆర్‌టీయూ రాష్ట్ర నాయకులు ,మంద సోమరాజు అన్నారు. పట్టణంలో బుధవారం ఫ్రెండ్స్ క్లబ్ ఆవరణలో ఆమె చిత్రపటానికి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఫ్రెండ్స్ క్లబ్‌అధ్యక్షులు పూల నాగయ్య అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో డెమోక్రసీ జిల్లా కార్యదర్శి రాచకొండ జనార్ధన్ , పీఆర్‌టీయూ అధ్యక్షులు ఎండి,కాజాహలి , గ్రంథాలయం డైరెక్టర్ ఆడెపు బాలస్వామి, కోలల్కారి గోపి, పూల చంద్రకుమార్, చెక్క రాజు, ప్రదీప్ రెడ్డి, ఓటెపుమాధవ్, మురళి, నరసమ్మ, లక్ష్మి రాము, ఫ్రెండ్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

పట్టణంలో సావిత్రిబాయిపూలే విగ్రహానికి ఓబీసీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎగ్గిడి శ్రీశైలం పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నియోజవర్గ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు ఖమ్మం పెళ్లి శ్రీరాములు, పేరపు రాములు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్, రైతు సంఘం మండల నాయకులు పిక్క గణేష్, బండా శ్రీనివాస్,గొట్టి ప ముల రాజు, యాదపాక దీప, డాక్టర్ వెంకటయ్య , ప్రశాంత్, ఖమ్మం పెళ్లి రాజు తదితరులు పాల్గొన్నారు.


చందన పాఠశాలలో...

బొమ్మలరామారం: మహిళల జీవితాలలో వెలుగులు నింపిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని ప్రధానోపాధ్యాయురాలు నిర్మల జ్యోతి అన్నారు. మండలంలోని మర్యాల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం సావిత్రిబాయిపూలే జయంతి సందర్భంగా పాఠశాలలో విద్యార్థులతో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస చారి, ముఖీత్, సైదులు, ముబీన్, బాలసుబ్రహ్మణ్యం, చంద్రమౌళి, జహంగీర్, యామిని, విజయలక్ష్మి, భవాని పాల్గొన్నారు.

రాజాపేట : భారతదేశంలో అణగారిన వర్గాల మహిళలకు అక్షర జ్ఞానాన్ని నేర్పి బడుగుల బతుకుల్లో వెలుగులు నింపిన సావిత్రిబాయి పూలే 193వ జయంతిని పురస్కరించుకొని బుధవారం రాజపేట మండల కేంద్రంలో నవభారత యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమంలో సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమాంఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో కోయ జాన్, కోయ ఉపేందర్, కోయ రాజు, పెద్దోళ్ల ప్రభాకర్, పెద్దోళ్ల శేఖర్, కోయ జహంగీర్, పెద్దోళ్ల కమలాకర్,పెద్దోళ్ల యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

ఐఎస్ఐ మార్క్‌పై అవగాహనా సదస్సు

నవతెలంగాణ-భువనగిరిరూరల్

మండలంలోని అనంతారం బీసీ గురుకుల స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ యందు బుధవారం బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు ఐఎస్ఐ మార్క్‌పై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ ఈ సందర్భంగా బిఐఎస్ రాష్ట్ర సీనియర్ డైరెక్టర్ కేవీ.రావు, జాయింట్ డైరెక్టర్ రాకేష్ తన్నీరు, స్టాండర్డ్ ప్రమోషన్ ఆఫీసర్ అభి సాయి మాట్లాడారు. వివిధ వస్తువుల నాణ్యత ప్రామాణికతను తనిఖీ చేయడానికి ఐఎస్ఐ మార్క్, బంగారం యొక్క స్వచ్ఛతకు హాల్ మార్క్ , వ్యవసాయ వస్తువుల నాణ్యతకు అగ్రి మార్కు,ఎలక్ట్రానిక్ వస్తువులకై ఎస్ మార్క్ నిత్యజీవితంలో ఎంతో ఉపయోగపడతాయని వివరించారు. ఐఎస్ఐ మార్కు లేని వస్తువులు మార్కెట్లో కనిపిస్తే బిఐఎస్ కేర్ ఆప్ ద్వారాసమాచారం అందిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం విద్యార్థులకు స్టాండర్డ్ రైటింగ్ కాంపిటేషన్ ,పోస్టర్మేకింగ్ కాంపిటీషన్ నిర్వహించారు. గెలుపొందిన వారికి నగదు సర్టిఫికెట్స్ బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానాచార్యులు పి వెంకటేశ్వర్ రెడ్డి, ఏటీపీ మెగా, డి డబ్ల్యూ రజిత, అధ్యాపకులు మహేష్, వహీద్, దశరథ, శ్రీను, ఝాన్సీ, శ్రీవాణి, శ్రీలత,కృష్ణ, బాలు, ఖాదర్, కిరణ్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న ప్రజా పాలన కార్యక్రమం

నవతెలంగాణ-వలిగొండరూరల్

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమం మండలంలోని ఎం తుర్కపెల్లి, గొల్నేపల్లి, అరూర్, నెమిలకాల్వ గ్రామాలలో బుధవారం కొనసాగింది. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ వాకిటి పద్మఅనంతరెడ్డి, సర్పంచులు గూడూరు శివశాంత్ రెడ్డి, చిట్టెడి జయమ్మ జనార్దన్ రెడ్డి, తుమ్మల పద్మమ్మ, వంగాల బిక్షపతి, బెలిద సునీతా నాగేశ్వర్, తుమ్మల వెంకట్ రెడ్డి, పసల జ్యోతి విజయానంద్, మండల ప్రత్యేక అధికారి శేఖర్ రెడ్డి, ఎంపిడిఓ గీతా రెడ్డి, తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ అధికారి అంజనీదేవి, ఎపిఓ కేదారీశ్వర్, సుగుణాకర్ రావు, ఆర్ ఐ మనోహర్, కర్ణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుని పై పోక్సో కేసు నమోదు చేయాలి

- కొడారి వెంకటేష్

నవతెలంగాణ - భువనగిరి

పట్టణంలోని బ్రిల్లియంట్ గ్రామర్ హైస్కూల్ లోని పదవ తరగతి చదువుతున్న విద్యార్థినికి అసభ్యంగా మెసేజ్ లు పెట్టి వేధిస్తున్న ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుడు బి. సంజయ్ (గెస్ట్ టీచర్) పై పోక్సో కేసు నమోదు చేయాలని ఆల్ ఇండియా పేరెంట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కొడారి వెంకటేష్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ మూడు నెలలుగా ఉపాధ్యాయుడు, విద్యార్థినికి పరీక్షల్లో ఎక్కువ మార్కులు రాకుండా చేస్తానని బెదిరిస్తున్నాడని తెలిపారు. తనతో చాటింగ్ చేయాలని, తనను ప్రేమించాలని, అసభ్యంగా మెసేజ్ లు పంపిస్తూ వేధిస్తున్నాడని తెలిపారు. పాఠశాలలో పదవతరగతి విద్యార్థులకు స్టడీ అవర్స్ టైం లో సబ్జెక్ట్ టీచర్ తప్ప, సిబ్బంది ఎవ్వరూ లేకుండా స్టడీ అవర్స్ నిర్వహించడం, పాఠశాలలో సీసీ కెమెరాలు లేకపోవడం , యాజమాన్యం నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుందన్నారు. పాఠశాల యాజమాన్యం పై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారిని, జిల్లా కలెక్టర్‌ను కోరారు.

ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజా పాలన

నవతెలంగాణ-ఆత్మకూర్(ఎం)

ప్రజల సమస్యలు పరిష్కరించడం కోసమే రాష్ట్ర ప్రభుత్వం ప్రజల వద్దకు ప్రజా పాలన ప్రారంభించిందని వైస్ ఎంపీపీ భాష బోయిన పద్మ పాపయ్య అన్నారు. బుధవారం మండలంలోని కూరెళ్ల గ్రామంలో ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దరఖాస్తుదారులు ఏమన్నా సందేహాలు ఉంటే కార్యక్రమంలో ఏర్పాటుచేసిన హెల్ప్ సెంటర్లను వినియోగించుకొని కొట్టివేతలు, తప్పులు లేకుండా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ భాషపోయిన ఉప్పలయ్య ఆర్ఐ సిహెచ్ యాదగిరి అధికారులు, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

రేణికుంట గ్రామాన్ని అన్నిరకాలుగా అభివృద్ధి చేస్తా

నవతెలంగాణ-రాజాపేట

మండలంలోని రేణికుంట గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. బుధవారం రేణికుంట గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. చారిత్రాత్మక, పోరాటాల గ్రామమైన రేణికుంటను అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తానని, బేగం పేట బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను పలువురు శాలువా పూలమాలలతో సత్కరించారు. గ్రామ పొలిమేరలో దుర్గమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం గ్రామస్తులు డప్పు చప్పులతో ఊరేగింపుగా స్వాగతం పలికారు. ర్యాలీగా వచ్చిన బీర్ల ఐలయ్య స్వాతంత్ర్య సమరయోధుడు చింతలపూరి రామ్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. పద్మశాలి కులస్తులు చేనేత శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, ఎంపీపీ గోపగాని బాలమని యాదగిరి గౌడ్, సర్పంచ్ బూర్గు భాగ్యమ్మ నర్సిరెడ్డి , ఎంపిటిసి బొద్దుల మౌనిక నగేష్ , జెడ్పి సీఈవో కృష్ణారెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్ పద్మావతి, తహసిల్దార్ దామోదర్, పంచాయతీరాజ్ ఏఈ పూర్ణచంద్రరావు. తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన బోగారం ఎంపీటీసీ

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని భోగారం గ్రామానికి చెందిన ఎంపీటీసీ గోగు పద్మ సత్తయ్య బుధవారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం కండువా కప్పి గోగు పద్మ సత్యము పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరూ కలిసిమెలిసి కలిసికట్టుగా పనిచేస్తూ రామన్నపేట అభివృద్ధికి దోహదపడాలనిసూచించారు. గోగు పద్మ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాల అమలు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో రామన్నపేట జడ్పిటిసి పున్న లక్ష్మీ జగన్మోహన్, దుబ్బాక ఎంపీటీసీ మాడూరి జ్యోతి రామచంద్రరావు, నాయకులు జేల్లా వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-భువనగిరిరూరల్

ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని భువనగిరి మాజీ ఎంపీపీ తోటకూర వెంకటేష్ యాదవ్ అన్నారు. బుధవారం ఆయన పగిడిపల్లి 12వ వార్డులో ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ పథకంలో భాగంగా ప్రజాపాలన కార్యక్రమాన్ని తీసుకొచ్చిందన్నారు. అర్హులను ఎంపిక చేసి, ప్రభుత్వ సంక్షేమ ఫలాలను అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌యుఐ జిల్లా ఉపాధ్యక్షులు నోముల తరుణ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రంగా ఆనంద్, రాపాక రాములు, పడిగం శీను, బాల శంకర్, వేణు, రాజు, సతీష్ లు పాల్గొన్నారు.

2యూనిట్స్ ఆక్సిజన్

నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (హెచ్పిసిఎల్), పైప్ లైన్ ఘట్కేసర్ వారు కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా రెండు యూనిట్స్ ఆక్సిజన్ కాన్సన్ట్రేటర్స్ ను బుధవారం ఆస్పత్రి సూపరిండెంట్ డా. బి వీరన్న కు హెచ్పిసిఎల్ ఆఫీసర్ నాగ అయ్యప్ప అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ వీరన్న మాట్లాడుతూ ఆక్సిజన్ కాన్సన్ట్రేటర్స్ రోగులు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు. హెచ్పిసిఎల్ కంపెనీ సామాజిక బాధ్యతతో ఏదో ఒక రూపంలో సహాయం చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.

డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కను కలిసిన డాక్టర్ నగేష్

నవతెలంగాణ-ఆలేరుటౌన్



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను బుధవారం హైదరాబాద్‌లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఆలేరు మాజీ శాసనసభ్యులు, జిల్లా జడ్పీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ కుడుదుల నగేష్, గాంధీ మెడికల్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రవీంద్ర కుమార్ తో మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా అభివృద్ధిపై తీసుకోవాల్సిన అంశాల గురించి చర్చించారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

శంకర్‌ని పరామర్శించిన బిక్షమయ్య గౌడ్

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్యగౌడ్, బుధవారం సికింద్రాబాద్లోని యశోద హాస్పిటల్‌లో అనారోగ్యం కారణంగా చికిత్స పొందుతున్న జిల్లా రేషన్ డీలర్ల సంఘం, బీఆర్ఎస్ నాయకులు కందుల శంకర్‌ని కలిసిఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు.

ఈ-కేవైసీ పేరిట దోపిడీ

- అక్రమాలకు తెరలేపిన ఎల్‌పీజీ డీలర్లు
- ఉదయం నుంచే గ్యాస్ ఏజెన్సీల ఎదుట జనం బారులు
- ఇదే అదునుగా దోపిడీకి పాల్పడుతున్న కొందరు నిర్వాహకులు
- ఉచితంగా చేయాల్సిన ఈ-కేవైసీ ప్రక్రియకు డబ్బులు వసూలు
- మరికొందరేమో బలవంతంగా గ్యాస్‌పైపులు అంటగడుతున్న వైనం
- పట్టించుకోని అధికారులు.. మండిపడుతున్న ప్రజలు

ఈ-కేవైసీ ముసుగులో కొన్ని కొన్ని గ్యాస్ ఏజెన్సీలు అక్రమాలకు పాల్పడుతున్నాయి. అవసరం లేకపోయినా సిలిండర్ పైపులను అంటగడుతున్నాయి. అది కూడా నిర్ణీత ధరకన్నా రెట్టింపు డబ్బులు వసూలు చేస్తూ వినియోగదారులను దోచుకుంటున్నాయి. వాస్తవానికి ఈ-కేవైసీ చేయడానికి నిర్దేశిత గడువేమీ లేదు. అయితే, ఈ నెలాఖరులోపు పూర్తి చేసుకుంటేనే రూ.500కు వంట గ్యాస్ పథకం వర్తిస్తుందన్న పుకార్లు షికార్లు చేశాయి. దీంతో ఉమ్మడి జిల్లాలో వినియోగదారులు ఏజెన్సీల ఎదుట బారులు తీరుతున్నారు. ఇదే అదనుగా కొందరు గ్యాస్ ఏజెన్సీల నిర్వాహకులు దోపిడీకి తెరలేపారు. ఏజెన్సీల్లోనే ఉచితంగా చేయాల్సిన ఈ-కేవైసీ ప్రక్రియను మీసేవ నిర్వాహకులకు అప్పగించి డబ్బులు వసూలు చేయిస్తున్నారు. మరికొందరేమో నిర్బంధంగా గ్యాస్ పైపులను అంటగడుతూ దోచుకుంటున్నారు.

నవతెలంగాణ -నల్లగొండ టౌన్



ఈ-కేవైసీ పేరుతో కొందరు అక్రమాలకు పాల్పడుతున్నారు. గ్యాస్ ఏజెన్సీలకు వచ్చే వారి నుంచి దోపిడీకి పాల్పడుతున్నారు. ఈ నెలాఖరులోపే ఈ-కేవైసీ చేయించుకోవాలని ప్రచారం జరగడంతో జనం గ్యాస్ ఏజెన్సీల వద్ద బారులు తీరుతున్నారు. దీంతో ఉదయం నుంచే ఏజెన్సీల వద్ద విపరీతమైన రద్దీ నెలకొంటున్నది. రాత్రి దాకా ఇదే 'వరుస' కనిపిస్తున్నది. గ్యాస్ వినియోగదారులు ఈ-కేవైసీ చేయించుకుంటేనే రూ.500కు వంటగ్యాస్ పథకం అమలవుతుందని ప్రచారం జరగడమే ఇందుకు కారణం. వాస్తవానికి ఈ-కేవైసీ చేయించుకోవడానికి నిర్దేశిత సమయం లేదని వంటగ్యాస్ డీలర్లు స్పష్టం చేస్తున్నారు. వీలైనంత త్వరగా కస్టమర్ల ఈ-కేవైసీ పూర్తి చేయాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించిందని చెబుతున్నారు. ప్రస్తుత ఈ-కేవైసీ ప్రక్రియకి, రూ.500కు సిలిండర్ పథకానికి సంబంధించి ఎలాంటి సంబంధం లేదని తేల్చి చెబుతున్నారు. ఇదేమి తెలియని జనం మాత్రం ఏజెన్సీల వద్ద బారులు తీరుతున్నారు.

ఏజెన్సీల ఎదుట బారులు....

ఎన్నికల ముందర కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీల్లో భాగంగా రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇస్తామని హామీ ఇచ్చింది. ప్రస్తుతం హస్తం పార్టీ అధికారంలోకి రావడంతో వంటగ్యాస్ పథకం ఎప్పుడు ప్రారంభమవుతుందని వినియోగదారులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే, సబ్సిడీ వంటగ్యాస్ పొందాలంటే ఈ నెలాఖరులోపే ఈ-కేవైసీ చేయించుకోవాలని పుకార్లు చెలరేగాయి. దీంతో జిల్లా కేంద్రంలో జనం ఏజెన్సీలకు పరుగులు పెడుతున్నారు. ఉదయం నుంచి రాత్రిదాకా క్యూలో నిల్చుని మరీ ఈ-కేవైసీ చేయించుకుంటున్నారు.

అక్రమాలకు తెర....

వినియోగదారుల ఆత్రుతను ఏజెన్సీల నిర్వాహకులు కొందరు సొమ్ము చేసుకుంటున్నారు. ఏజెన్సీలే ఉచితంగా ఈ-కేవైసీ ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉంటుంది. అయితే, కొందరు గ్యాస్ డిస్ట్రిబ్యూటర్లు ఈ ప్రక్రియ చేపట్టకుండా మీసేవ నిర్వాహకులకు అప్పగించారు. తమ లాగిన్ ఐడీ, పాస్‌వర్డ్ వివరాలు వారికి ఇచ్చి వినియోగదారులను అక్కడికి పంపిస్తున్నారు. మీసేవకు వెళ్లిన కస్టమర్ల నుంచి మీసేవ నిర్వాహకులు డబ్బులు వసూలు చేస్తున్నారు. ఇక మరికొన్ని ఏజెన్సీలేమో తమ వద్దకు వచ్చిన వినియోగదారులకు ఉచితంగానే ఈ-కేవైసీ చేస్తున్నా, నిర్బంధంగా గ్యాస్ పైపును అంటగడుతున్నారు. కస్టమర్లు వద్దంటున్నా తీసుకోవాల్సిందేనని బలవంతం చేసి మరీ కొనిపిస్తున్నారు. మార్కెట్‌లో రూ.100లకు లభించే గ్యాస్‌పైప్‌ను రూ.200లకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఉమ్మడి జిల్లాతో సహా పలుచోట్ల ఇదే పరిస్థితి ఉన్నా అధికారులు స్పందించడం లేదని వినియోగదారులు వాపోతున్నారు.

ఇంటికే వచ్చి ఈ-కేవైసీ....

ఈ-కేవైసీ పూర్తి చేయడానికి నిర్దేశిత సమయం లేదని గ్యాస్ డీలర్లు స్పష్టం చేస్తున్నారు. అయితే, ఉజ్వల గ్యాస్ కనెక్షన్ ఉన్న వారు మాత్రం ఈ నెలాఖరు లోపు ఈ-కేవైసీ చేయించుకోవాల్సి ఉందని చెబుతున్నారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఉజ్వల గ్యాస్ కనెక్షన్ వినియోగదారులు నిర్దేశిత సమయంలోపు చేయించుకుంటే సరిపోతుందన్నారు. ఈ నెలాఖరులోగా ఈ-కేవైసీ చేసుకుంటేనే రూ.500లకు వంటగ్యాస్ ఇస్తారనే ప్రచారంలో వాస్తవం లేదన్నారు. రూ.500కు వంటగ్యాస్ పథకానికి సంబంధించి ఎలాంటి విధివిధానాలు తమకు అందలేదని స్పష్టం చేశారు. మరోవైపు, ఈ-కేవైసీ కోసం వినియోగదారులు ఏజెన్సీల వద్దకు వచ్చి ఇబ్బందులు పడాల్సిన అవసరం లేదని ఎల్‌పీజీ డీలర్స్ అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. తమ డెలివరీ బాయ్‌లు ఇంటికి వచ్చినప్పుడు ఈ ప్రక్రియను పూర్తి చేయించుకోవచ్చున్నారు. తప్పుడు ప్రచారాలు నమ్మి ఏజెన్సీల వద్ద బారులు తీరి ఇబ్బందులు పడవద్దని సూచించారు.

మాటల్లోనే కాదు చేతల్లోనూ...

ఆదర్శాన్ని చూపే ఐఏఎస్ ఆఫీసర్

- జిల్లా కలెక్టర్ గా దాసరి హరిచందన నియామకం
- నేడు బాధ్యతలు స్వీకరించే అవకాశం..!

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్



ఆమె బుర్ర నిండా బుద్ధులే.. అందులో బోలెడంత సృజనాత్మకత.. సమాజానికి ఏదో చేయాలనే తపన. ప్రకృతిని మనం ప్రేమిస్తే..అది మనల్ని చల్లగా దీవిస్తుందని విశ్వసించి పర్యావరణ పరిరక్షణ కోసం తపిస్తూ.. తోటి అధికారుల కంటే భిన్నంగా ఆలోచిస్తూ.. మాటల్లోనే కాకుండా చేతల్లోనూ అందరికీ ఆదర్శం. అందుకే ఇప్పటికే అనేక అవార్డులను పొందారు. అంతేకాకుండా దేశంలోనే ప్రతిభావంతమైన పది మంది ఐఏఎస్ అధికారుల్లో ఒకరు గా గుర్తింపు పొందారు.ఆమె ఐఏఎస్ అధికారిణి దాసరి హరిచంద్ర. 2010 ఐఏఎస్ బ్యాచ్‌కి చెందిన దాసరి హరిచందన నూతన జిల్లా నారాయణపేట జిల్లా కలెక్టర్‌గా పని చేస్తున్నారు .కాగా రాష్ట్ర ప్రభుత్వం బుధవారం చేసిన ఐఏఎస్ బదిలీల్లో.. భాగంగా నల్లగొండ జిల్లా కలెక్టర్‌గా దాసరి హరిచందనను ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి ఉత్తర్వులను జారీ చేశారు. మొన్నటి వరకు నల్లగొండ జిల్లా కలెక్టర్ గా పని చేసిన ఆర్వి. కర్ణన్ కు రాష్ట్ర ప్రభుత్వం పదోన్నతి కల్పిస్తూ వైద్య ఆరోగ్య శాఖ డైరెక్టర్‌గా నియమించింది. అనంతరం జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ గా అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ పాటిల్ కొనసాగుతున్నారు. కాగా ఇన్‌చార్జి కలెక్టర్ హేమంత్ కేశవ్ పార్టీ నుండి నేడు దాసరి హరిచంద్ర కలెక్టర్‌గా బాధ్యతలను స్వీకరించనున్నారు.

విద్యాభ్యాసం : బ్యాచిలర్ డిగ్రీ ని హైదరాబాద్ లోని సెయింట్ ఆన్స్ కళాశాలలో పూర్తి చేశారు. హైదరాబాద్ యూనివర్సిటీలో మాస్టర్స్ ఇన్ పొలిటికల్ సైన్స్, ఎమ్మెస్సీ ఎన్విరాన్మెంటల్ ఎకనామిక్స్‌ను లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌లో పూర్తి చేశారు.

కెరీర్ : విద్యాభ్యాసం పూర్తవ్వగానే వరల్డ్ బ్యాంక్ నిధులతో నిర్వహించబడుతున్న యుఎన్‌డీపీ ప్రాజెక్టులో సంవత్సరం పాటు పనిచేశారు. రెండుసార్లు యూపీఎస్‌సీ పరీక్షను రాశారు. 2010లో రెండవసారి యూపీఎస్‌సీ పరీక్షల్లో ఐఏఎస్ గా ఎంపిక అయ్యారు.

విధులు : విశాఖపట్నం అదనపు కలెక్టర్‌గా 2013 వరకు కొనసాగారు. అనంతరం 2013 నుండి 2014 వరకు విజయవాడ సబ్ కలెక్టర్ గా, 2014లో టీఎస్ క్యాడ్రీ ఎగ్జిక్యూటివ్ అసిస్టెంట్‌గా పనిచేశారు.2014 -19 వరకు జిహెచ్ఎంసి జోనల్ మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు నిర్వర్తించారు. 2019 నుండి బదిలీకి ముందు వరకు తెలంగాణలోని నూతన జిల్లా నారాయణపేట కలెక్టర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం చేపట్టిన బదిలీల్లో భాగంగా నల్లగొండ కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించనున్నారు.

అదనపు బాధ్యతలు...

లేక్స్ (సరస్సులు), సి ఎస్ ఆర్ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ అడిషనల్ కమిషనర్‌గా అదనపు బాధ్యతలను నిర్వహించారు.అదేవిధంగా హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ గా బాధ్యతలు నిర్వర్తించారు.

వక్ఫ్ భూమి కబ్జా కాకుండా కాపాడాలి

- ఆవాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండి. జహంగీర్



నవతెలంగాణ-భువనగిరి

పట్టణంలోని అలింపుర సర్వేనెంబర్ 963 లోని వక్ఫ్ భూమి కబ్జా కాకుండా కాపాడాలని ఆవాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండి.జహంగీర్ కోరారు. బుధవారం ఆవాజ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని భారత్ టాకీస్ ఎదురుగా ఉన్న 963 సర్వే నెంబర్లో ఉన్నవక్ఫ్ భూమిని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో ఉన్నటువంటి కోట్లాది రూపాయల విలువ గల వక్ఫ్ భూములు అన్యాక్రాంతం అయిపోతున్నాయన్నారు. వాటిని కాపాడడంలో అధికార యంత్రాంగం నిర్లక్ష్య వహిస్తుందన్నారు. 963 సర్వే నెంబర్లలో భూమిని సర్వే చేసి హద్దురాళ్లు ఏర్పాటు చేయాలని కోరారు.ఈ భూమిని పట్టణంలోని మైనార్టీలో సమిష్టి అవసరాల కోసం ఉపయోగించాలని అలా కాకుండా అధికారులు నిర్లక్ష్యం వల్లరాజకీయ పలుకుబడి కలిగిన ప్రైవేట్ వ్యక్తుల చేతిలోకి వెళ్ళుందన్నారు. దీనివల్ల వందల సంవత్సరాలనుండి మైనార్టీల ఆస్తి కరిగిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ప్రాంతంలో ఉన్న వక్ఫ్ భూముల రక్షణకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆవాజ్ జిల్లా అధ్యక్షులు ఎంఏ ఇక్బాల్ అధ్యక్షులు ఎండి లతీఫ్ ఆవాజ్ రాష్ట్ర నాయకులు ఎండి పాషా జిల్లా నాయకులు ముక్తార్ హుస్సేన్ ఎండి యూసుఫ్ సయ్యద్ ఉమర్ ఎండి అఫాన్ అబ్దుల్ హైదర్ పాల్గొన్నారు.

గోదాముల్లో ధాన్యం నిలువ చేసుకోవాలి

- టీఎన్‌జీఓ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు చిలక నరసింహారెడ్డి
- ఎమ్మెల్యే బీఎల్ఆర్‌కు ఘన సన్మానం

నవతెలంగాణ-మిర్యాలగూడ

రైతు ధాన్యానికి గిట్టుబాటు ధర రాకుంటే మార్కెట్ గోదాముల్లో నిల్వ చేసుకుని 75శాతం రుణ సౌకర్యం పథకం, రైతుబంధును రైతులు సద్వినియోగం చేసుకునేలా రైతులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని మార్కెటింగ్ శాఖ టీఎన్‌జీఓ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు చిలక నర్సింహారెడ్డి అన్నారు. మార్కెటింగ్ శాఖలో ఉద్యోగులకు 3 నెలలుగా వేతనాలు రాని పరిస్థితి ఏర్పడిందని, మెరుగు పర్చేందుకు చొరవ చూపాలని ఆయన అన్నారు. ఎమ్మెల్యే కానప్పుడు ధాన్యం అమ్ముకునేందుకు రైస్ మిల్లులవద్ద పడిగాపులు పడ్డ రైతులకు అన్నం అందించిన బిఎల్ఆర్ రైతులకు మేలే చేస్తారని ఆయన అన్నారు. తొలుత బీఎల్ఆర్‌ను మహారాజ టోపీ పెట్టి గజమాల, 200 నోటు బుక్కులతో సన్మానించారు. కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ది స్కైలాబ్ నాయక్, దామరచర్ల ఎంపిపి డి.నందిని రవితేజనాయక్, నాయకులు నాగునాయక్, టీఎన్ జీఓ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి ఎండి. ముక్రం, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మధుబాబు, మహేష్, స్థానిక మార్కెట్ కార్యదర్శి శ్రీధర్, సహాయ కార్యదర్శి సైదులు, గిరి, సిబ్బంది పురం రవిలు పాల్గొన్నారు.



ఆపరేషన్ స్మైల్ కార్యక్రమం పై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలి

- కలెక్టర్ హనుమంతు కె జెండగే

నవతెలంగాణ-భువనగిరిరూరల్



బాలల పరిరక్షణ కోసం చేపట్టిన ఆపరేషన్ స్మైల్ కార్యక్రమంపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని జిల్లా కలెక్టరు హనుమంతు కె జెండగే అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా మహిళా శిశు సంక్షేమశాఖ అధ్వర్యంలో ఆపరేషన్ స్మైల్ కార్యక్రమంపై పోలీసు, విద్య, వైద్య, కార్మిక, జిల్లా బాలల పరిరక్షణ విభాగం, చైల్డ్ హెల్ప్ లైన్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, బాలల సంక్షేమ సమితి అధికారులు, సభ్యులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆపరేషన్ స్మైల్ కార్యక్రమం జిల్లాలో ఈ నెల 1 నుండి 31 వ తేదీ వరకు అన్ని శాఖలు సమన్వయంతో కృషి చేసి తప్పిపోయిన పిల్లలు, బాల కార్మికులు, భిక్షాటన చేస్తున్న బాలలను అక్రమ రవాణాకు, నిరాదరణకు గురవుతున్న బాలలను గుర్తించి వారి పునరావాసానికి తగిన చర్యలు చేపట్టాలన్నారు. ఇందుకోసం భువనగిరి, చౌటుప్పల్, యాదగిరిగుట్ట డివిజన్లుగా మూడు బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఒక్కొక్క బృందంలో పోలీసు సబ్ ఇన్స్పెక్టర్, నలుగు పోలీసు కానిస్టేబుల్స్, ఒక లేబర్ ఆఫీసర్ బాలల పరిరక్షణ అధికారి, చైల్డ్ లైన్ అధికారి, స్వచ్ఛంద సంస్థల ప్రతినిథితో కూడిన బృందాలు పనిచేస్తున్నాయని తెలిపారు. బాలలు వివక్షతకు గురవుతున్న, సమస్యలున్న ప్రాంతాలను గుర్తించి, పిల్లల రక్షణకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. రక్షణ కోసం మనమున్నామనే భావన వారిలో కలిగించాలన్నారు. అందరూ సమన్వయంతో మంచి ఫలితాలు సాధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలల సంక్షేమ సమితి చైర్మన్ బండారు జయశ్రీ, అసిస్టెంట్ పోలీసు కమిషనర్ సాయి రెడ్డి వెంకటరెడ్డి, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి అన్నపూర్ణ, సభ్యులు శివరాజ్, మల్లేశ్, ఇస్తారి, బాల రక్ష భవన్ కోఆర్డినేటరు చందనేశ్వరి, బాలల పరిరక్షణ అధికారి సైదులు, చైల్డ్ లైన్ కోఆర్డినేటరు దశరథ, ఎన్జిఓ శివలింగం, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్లు మొయినుద్దీన్, ప్రవీణ్, విద్యా శాఖ ఎఎంఓ శ్రీనివాస్, వైద్య శాఖ ప్రోగ్రామ్ ఆఫీసర్ మధుసూదన్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను పరిష్కరించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు



నవతెలంగాణ-మోతె

ప్రజాసమస్యలను పరిష్కరించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు డిమాండ్ చేశారు.బుధవారం ఆ సంఘం ఆధ్వర్యంలో ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రాఘవపురం గ్రామంలో ప్రజాపాలనలోపాల్గొని నియోజకవర్గ ప్రత్యేక అధికారి గూడ వెంకటేశ్వర్లు కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో అసంపూర్తిగా ఉన్న అంగన్వాడీ భవనాలను త్వరితగతిన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.గ్రామంలో గ్రంథాలయం ఏర్పాటు చేసి యువతీ యువకులను ఆదుకోవాలని కోరారు.మిషన్ భగీరథ జలాలు ప్రతి ఇంటికి అందేలా చూడాలన్నారు.గ్రామంలో గడ్డిబండ డొంకను రోడ్డుగా మార్చి రైతులను ఆదుకోవాలని కోరారు.రాఘవపురం నుండి సీతానగరం వరకు బీటీ రోడ్డు నిర్మాణం ఏర్పాటు చేయాలన్నారు .రాఘవపురం నుండి నామవరం వరకు బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు.దళిత కాలనీలో కమ్యూనిటీ హాల్ నిర్మించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి గుండాల గంగులు ,ఎంపీడీవో హరిసింగ్, మండల కమిటీ సభ్యులు కిన్నెర పోతయ్య,గ్రామ కార్యదర్శి స్వప్న, గ్రామస్తులు పాల్గొన్నారు

అర్హులందరికీ పథకాలు

నవతెలంగాణ-తుర్కపల్లి

అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు అందుతాయని మండల స్పెషల్ ఆఫీసర్ ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్యాంసుందర్‌రావు అన్నారు. బుధవారం మండలంలోని తిరుమలాపూర్ గ్రామంలో ప్రజా పాలన కార్యక్రమంలో ఆయన పాల్గొని దరఖాస్తుల స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఉమాదేవి, సర్పంచ్ నాంసాని సత్యనారాయణ ,ఉప సర్పంచ్ సముద్రాల వెంకటేష్, వార్డు సభ్యులు దొనికెన వెంకటేష్ ,పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు వంగ నారాయణరెడ్డి, మాజీ సర్పంచులు వంగ రాజు రెడ్డి ,అయినాల మహేందర్ రెడ్డి, వంగ దయాకర్ రెడ్డి ,వంగ కరుణాకర్ రెడ్డి ,సముద్రాల సత్యనారాయణ ,పంచాయతి కార్యదర్శి జ్యోతి, గ్రామస్తులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్ ని కలిసిన ఉపేందర్ రెడ్డి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డిని, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి, జనగాం ఉపేందర్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. పూల బొకే అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఆలేరు నియోజకవర్గ అభివృద్ధిపై చర్చించారు. ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

జీవితాన్ని నిలబెట్టిన జీవన్దాన్

- కిడ్నీ మార్పిడి చేసిన యశోధ హాస్పిటల్ వైద్యులు
- బాధితులు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలంటున్న వైద్యులు

నవతెలంగాణ-కోదాడరూరల్



చిన్న వయస్సులోనే రెండు కిడ్నీలు చెడిపోయి డయాలసిస్ ద్వారా జీవితాన్ని నెట్టుకొస్తున్న కోదాడకు చెందిన ఓ యువకుడికి జీవన్దాన్ ట్రస్ట్ ద్వారా ఉచితంగా కిడ్నీమార్పిడి చేసి అతని జీవితంలో వెలుగులు నింపారు. యశోధ వైద్యశాల వైద్యబృందం. ఆవయవమార్పిడి అవసరమైన బాధితులు తమ పేర్లను జీవన్దాన్ ట్రస్ట్‌లో నమోదు చేసుకోవాలని, అన్నిరకాల అవయవాలు ఈ ట్రస్ట్ ద్వార అందించబడతాయని వైద్యులు అంటున్నారు. దీనికి సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. కోదాడకు చెందిన షేక్ ఫయాజ్ కు 32 సంవత్సరాల వయస్సులోనే రెండు కిడ్నీలు చెడిపోయాయి. నిత్యం డయాలసిస్ చెయ్యాల్సిన పరిస్థితి. ఈ క్రమంలో ఆయన హైదరాబాద్‌లోని యశోద వైద్యశాల నెఫ్రాలజిస్ట్ డాక్టర్ కిరణ్ ను సంప్రదించారు. ఆయన సూచన మేరకు ఫయాజ్ యశోద వైద్యశాల ద్వార జీవన్దాన్ ట్రస్ట్‌లో తన పేరును నమోదు చేసుకున్నారు. రెండు నెలల కింద యాక్సిడెంట్లో చనిపోయిన యుకుడి కిడ్నీ అందుబాటులో ఉందని జీవనాన్ ట్రస్ట్ నుంచి యశోధ వైద్యశాలకు సమాచారం రావడంతో వెంటనే ఫయాజ్ను పిలిపించి ఒక కిడ్నీ మార్పిడి చేశారు. దీంతో దాత అవసరం లేకుండానే సులువుగా ఆయనకు కిడ్నీమార్పిడి జరిగి ప్రస్తుతం ఆరోగ్యంగా ఉన్నాడని అతని కుటుంబ సభ్యులు తెలిపారు. పేద రోగులకు జీవన్దాన్ ట్రస్ట్ ఎంతో ఉపయోగపడుతుంది. ఆవయవ మార్పిడి అవసరమైన బాధితులు తమ పేర్లను జీవన్దాన్ ట్రస్ట్ లో నమోదు చేసుకోవాలి.ఈ ట్రస్ట్ ద్వార దాతలు అవసరం లేకుండానే అవసరమైన అవయవాలు లభ్యం అవుతాయి. అవసరమైన వారు తమను సంప్రదిస్తే పేర్లను నమోదు చేయడంతో పాటు ఆవయవాలు అందుబాటులో రాగానే మేము మార్పిడి చేస్తాము అని వైద్యులు తెలుపుతున్నారు.

ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-మర్రిగూడ

మండలంలోని రాంరెడ్డి పల్లి, అజ్జలాపురం గ్రామాలలో బుధవారం ప్రజా పాలన అభయహస్తం ఆరు గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు. రాంరెడ్డి పల్లి నుండి 883, అజ్జలాపురం 420 దరఖాస్తులను స్వీకరించారు. 3వ తేదీ వరకు మండలంలోని 18 గ్రామ పంచాయతీలలో 9621 దరఖాస్తులను స్వీకరించినట్లు తాసిల్దార్ బక్క శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జే.వెంకటేశ్వరరావు,డిప్యూటీ తాసిల్దార్ తారకరామన్,సూపరింటెండెంట్ సయ్యద్ యాకూబ్, ఆర్ఐ బషీర్, ఏపీయం సంకుహరి, ఏపీవో వెంకటేశం, ఏవో హేమలత, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ వెంకటేశ్వర్లు, ఐసిడిఎస్ సూపర్వైజర్ యశోద, సర్పంచులు, ఎంపీటీసీలు, అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో సన్మానం

నవతెలంగాణ-పెద్దవూర

హైదరాబాదులోని రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ పట్టణ రెడ్ క్రాస్ చైర్మన్ భీమ్ రెడ్డి, రెడ్ క్రాస్ డైరెక్టర్ జ్యోతి, స్టేట్ మహిళా అధ్యక్షురాలు దీపిక బిల్లా, నాగార్జునసాగర్ నియోజకవర్గ ఓబిసి అధ్యక్షులు ఉంగరాల శ్రీను, నియోజకవర్గం అధ్యక్షులు పగడాల నాగరాజు, మున్సిపాలిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ తుమ్మలపల్లి రంగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ మెంబర్ కోట నాగిరెడ్డి, హాలియా టౌన్ ప్రెసిడెంట్ వెంపటి శ్రీను, తుమ్మలపల్లి సుధాకర్ రెడ్డి, చల్ల హనుమంత్ రెడ్డి రత్నం పాల్గొన్నారు.



ప్రతి గడపకు అభయహస్తం గ్యారంటీలను చేరవేస్తాం

- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-తుర్కపల్లి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభయా హస్తం గ్యారంటీలను ప్రతి గడపకూ చేర్చాలనే లక్ష్యంతో ఈ ప్రజాపాలన గ్రామ సభ కార్యక్రమం నిర్వహించారని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య బుధవారం తుర్కపల్లి మండలం గంధమల్ల,వీరారెడ్డిపల్లి,గ్రామాల్లో ప్రజాపాలన గ్రామ సభలో పాల్గొని మాట్లాడారు.ముందుగా అభయా హస్తం గ్యారెంటీల దరఖాస్తులను ప్రజల నుండి సేకరించారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు గ్రామ సర్పంచ్ జక్కుల శ్రీవాణి,ఎంపీటీసీ కనుగంటి శ్రీనివాస్, జడ్పి సీఈఓ కృష్ణ రెడ్డి ,స్పెషల్ ఆఫీసర్ శ్యామ్ సుందర్,ఎంపీడీఓ ఉమాదేవి, పాల్గొన్నారు.



పోలమోని రాములమ్మ మృతి బాధాకరం

నవతెలంగాణ-చింతపల్లి

వార్డుమెంబర్ పొలమోని రాములమ్మ మృతి బాధాకరమని సర్పంచ్ రాటకొండ రుద్రమదేవి నరేంద్ర ప్రసాద్, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు చేపూరి వెంకటేష్ అన్నారు. బుధవారం చింతపల్లి మండలంలోని కురుమేడు గ్రామానికి చెందిన మొదటి వార్డ్ నెంబర్ పోలమోని అయోధ్య తల్లి అయిన రాములమ్మ అకస్మాత్తుగా మరణించడం ఎంతో బాధాకరమని వారన్నారు. వారి కుటుంబానికి మాజీ ఎంపీటీసీ ఉప్పు శ్రీశైలం,మాజీ సర్పంచ్లు గౌని జంగయ్య, కురుమేటి బజారు, బిజెపి దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు గాదరి జంగయ్య, ముదిరాజ్ సంఘం నాయకులు పోలమోని శేఖర్, ఉప సర్పంచ్ పెంటమల జంగయ్య ముదిరాజ్ సంఘం నాయకులు తదితరులున్నారు.



సీడబ్ల్యూసీ హమాలీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

- సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు
- 80 మంది సీడబ్ల్యూసీ కార్మికులు సీఐటీయూలో చేరిక

నవతెలంగాణ-నేరేడుచర్ల

సీడబ్ల్యూసీ హమాలీ కార్మికులను 4వ, తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని ఆల్ హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు కేంద్ర రాష్ట ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.బుధవారం నేరేడుచర్ల పట్టనంలో ఆయన మాట్లాడారు.పట్టణంలోని సెంట్రల్ వేర్ హౌసింగ్ హమాలీ కార్మికులు ఎగుమతి దిగుమతి చేస్తున్న కానీ వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించక పోవడం అన్యాయమన్నారు.కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ లైన గిడ్డెంగులల్లో పని చేసి ప్రభుత్వానికి , వ్యాపారస్తులకు లాభాలు తెచ్చే హమాలీలకు పని దినాలు కుదించటం, సీజనల్‌గా పని ఉండడం వల్ల హమాలీలు పస్తులు ఉండాల్సిన పరిస్థితి దాపురించిందన్నారు.ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీలకు చెందిన హమాలీలకు సంక్షేమబోర్డు ఏర్పాటు చేయాలన్నారు. బోనస్, పండుగ అలవెన్సులు పెంచాలని డిమాండ్ చేశారు.రెండేండ్లకోసారి రాష్ట్ర స్థాయిలో జరిగే రేట్ల ఒప్పందం చేయాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ధరలు పెంచాలని, ఈఎస్ఐ, పీఫ్ అమలు చేయాలని కోరారు.అనంతరం 809 మంది సీడబ్ల్యూసీ హమాలీ కార్మికులు సీఐటీయూలో చేరారు.ఈ సమావేశం లో సీఐటీయూ మాజీ నాయకులు పారేపల్లి శేఖర్‌రావు, రామ్మూర్తి, కార్మిక నాయకుడు నగేష్, కొడిరెక్క శ్రీను,సాంబయ్య, ఇంజమూరి పాపయ్య,నాగరాజు,నాగయ్య, దేవోజి తదితరులు పాల్గొన్నారు.



వాడీవేడీగా మండల సర్వసభ్య సమావేశం

- రేషన్ కార్డులు లేని వాళ్ళు ప్రతి ఒక్కరూ దరఖాస్తుచేసుకోవాలి

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల మండల సర్వసభ్య సమావేశం వాడి వేడిగా కొనసాగింది. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కొలను సునీత వెంకటేష్ అధ్యక్షతన మండల సర్వసభ సమావేశం బుధవారం నిర్వహించినారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత మొదటిసారి మండల సర్వసభ్య సమావేశానికి హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకోవడానికి ప్రభుత్వం తరఫున సహకరిస్తామని అన్నారు. ఈ సందర్భంగా తాసిల్దార్ దశరథ నాయక్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రేషన్ కార్డు లేని వారు దరఖాస్తు చేసుకోవాలని ఇది నిరంతర ప్రక్రియ అని వివరించారు. ఈ సందర్భంగా వెలిమినేడు సీపీఐ(ఎం) ఎంపీటీసీ దేశబోయిన స్వరూప నరసింహ మాట్లాడుతూ పాఠశాలలో ప్రహరీగోడ నిర్మించకపోవడంతో విద్యార్థులు ఉపాధ్యాయులు ఇబ్బంది పడుతున్నారని విద్యా వాలంటీర్లు లేకపోవడంతో విద్యార్థులకు నాణ్యతగల విద్య అందించలేకపోతున్నారని సభా దృష్టికి తీసుకొచ్చారు. వివిధ గ్రామాల సర్పంచులు మాట్లాడుతూ గ్రామాలలో సిసిరోడ్లు వేయడానికి శంకుస్థాపనచేసి వదిలేసినారని మరికొన్ని చోట్ల అసంపూర్తిగా ఉన్నాయని వాటిని పూర్తి చేయాలని సభదృష్టికి తీసుకువచ్చారు. గ్రామాలలో జెడ్పి రోడ్లు కబ్జా అవుతున్నాయని, రోడ్లు కబ్జా కాకుండా అందుకు సంబంధిత అధికారులు వివిధ గ్రామాలలో పర్యవేక్షణ చేసి రోడ్లు ఆక్రమన జరగకుండా చూడాలని కోరారు. బొంగన్ చెరువు సర్పంచ్ సామిడి మోహన్ రెడ్డి మాట్లాడుతూ సబ్ స్టేషన్ లో సమస్య ఉండడంతో రైతులు గ్రామ ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అధికారిపై ఆవేదన వ్యక్తం చేశారు. ఎంపీపీ మాట్లాడుతూ సమస్య లేకుండా ప్రతి గ్రామంలో సమస్య లేకుండా చూసేందుకు అధికార పరిరక్షణ చేయాలని సూచించారు. అనంతరం ఎమ్మెల్యేకు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జెడ్ పి టి సి సుంకరి ధనమ్మ యాదగిరి, వైస్ ఎంపీపీ మర్ల అలివేలు రాంరెడ్డి, ఎంపీడీవో లాజర్, మండల స్థాయి అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.



రామన్నపేట ఎంపీపీ జ్యోతి పై అవిశ్వాసం!

నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేట ఎంపీపీ కన్నెబోయిన జ్యోతి బలరాం పై అవిశ్వాసం తీర్మానం పెట్టడానికి కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీలు సిద్ధమవుతున్నారా అనే సందేహం కలగక తప్పడం లేదు. 2019 సంవత్సరంలో స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీతో సీపీఐ(ఎం) , బిఆర్ఎస్‌తో సీపీఐ అవగాహన చేసుకుని పోటీ చేశాయి. సీపీఐ(ఎం)



మూడు ఎంపిటిసి స్థానాలైనా సిరిపురం, వెల్లంకి, నిర్నేముల లలో పోటీ చేసి గెలుపొందగా, కాంగ్రెస్ ఆరు ఎంపీటీసీ స్థానాలైనా రామన్నపేట 1, 3, జనంపల్లి, కక్కిరేణి, ఎన్నారం, సూరారం పోటీ చేసి గెలిచారు. ఎంపిపి టీసీ మహిళకు రిజర్వేషన్ కావడంతో కక్కిరేణి ఎంపీటీసీగా గెలుపొందిన కన్నెబోయిన జ్యోతి బలరాంను ఎంపీపీగా ఎన్నుకున్నారు. వైస్ ఎంపీపీగా నిర్నేముల సీపీఐ(ఎం) ఎంపీటీసీ నాగటి ఉపేందర్ ను ఎన్నుకున్నారు. అనంతరం ఎంపీపీ నాటి ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఆ తర్వాత కొద్ది రోజులకి సూరారం ఎంపీటీసీ దోమల సతీష్, రామన్నపేట ఎంపీటీసీ గొరిగే నరసింహ, ఎన్నారం ఎంపీటీసీ ఏనుగు పుష్పమ్మ, జనంపల్లి ఎంపీటీసీ వేమవరం సుధీర్ బాబు బీఆర్ఎస్‌లో చేరారు. దీంతో కాంగ్రెస్ పార్టీ బలం ఒకటికి పడిపోయింది. 2023 లో జరిగిన సాధారణ శాసనసభ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా చిరుమర్తి లింగయ్య పోటీ చేసి ఘోరపరాజ్యం కావడంతోపాటు రాష్ట్రంలోనూ బీఆర్ఎస్ అధికారం కోల్పోయి, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఎంపీటీసీలు మాడూరి జ్యోతి రామచంద్రరావు, ఎండి రేహాన్, ఏనుగు పుష్పమ్మ వెంకట్ రెడ్డి, పూస బాలమణి బాలనరసింహ, గోగు పద్మసత్తయ్య కాంగ్రెస్ పార్టీలో చేరడంతో కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీల సంఖ్య ఏడు కు పెరిగింది. అధికార బీఆర్ఎస్‌లో ఉన్న మాకు నిధులు ఇవ్వలేదని, నాటి ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అండదండలతో ఇష్టా రాజ్యంగా వ్యవహరించారని, అధికారిక కార్యక్రమాలకు కూడా ఆహ్వానించలేదని, విలువ కూడా ఇవ్వలేదని, మండల పరిషత్ నిధులను దుర్వినియోగం చేశారని దుబ్బాక ఎంపీటీసీ మాడూరి జ్యోతి, తుమ్మలగూడెం ఎంపీటీసీ పూస బాలమణి, రామన్నపేట ఎండి రేహాన్, సిపిఐ(ఎం) పార్టీ వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్, ఎంపీటీసీలు బడుగు రమేష్, ఎర్రోళ్ల లక్ష్మమ్మ నరసింహ ఇటీవల జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో తమ ఆవేదనను వ్యక్తం చేశారు. ఇంకొంతమంది బిఆర్ఎస్ పార్టీ ఎంపీటీసీలు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకోవడానికి సిద్ధమవుతున్నారనే వార్తలు వినవస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీలు ఎంపీపీ జ్యోతి బలరాం పై అవిశ్వాసం తీర్మానం ప్రవేశపెడితే సీపీఐ(ఎం)ఎంపీటీసీలు కలిసి వస్తే అవిశ్వాస తీర్మానం విజయం సాధించినట్లేనని రాజకీయ వర్గాలలో చర్చలు ముమ్మరంగా సాగుతున్నాయి. సీపీఐ(ఎం)అవిశ్వాస తీర్మానానికి మద్దతు ఇస్తుందో లేదో వేచి చూడాల్సిందే.



విద్యుత్ వాహనాలు వాడకంతో పర్యావరణహితం

- ఎస్ఎస్ మోటార్స్ మేనేజింగ్ డైరెక్టర్ సంగీత

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

రానున్న భవిష్యత్ అంతా విద్యుత్‌తో నడిచే వాహనాలదే అని, ఎలక్ట్రిక్ బైక్ ల వలన పర్యావరణం కు ఎలాంటి ఇబ్బంది లేదని ఎస్ఎస్ మోటార్స్ మేనేజింగ్ డైరెక్టర్ ఎం.సంగీత అన్నారు.బుధవారం ఖమ్మం రోడ్ లో పెట్రోల్ బంక్ ఎదురుగా ఎలక్ట్రికల్ బైక్ వాహనాల షోరూమ్ ప్రభుదేవా ఎంటర్ప్రైజెస్ ను ఆమె లాంఛనంగా ప్రారంభించి మాట్లాడారు.విద్యుత్‌తో నడిచే వాహనాలు వాడడం వలన ఆర్థికంగా ఎదుగుదల ఉంటుందన్నారు.పెట్రోల్,డీజిల్ ఖర్చులు తప్పుతాయని, తద్వారా విద్యుత్ వాహనాలు కొనుగోలు చేసిన వారు త్వరగా అభివృద్ధి చెందుతారని వివరించారు.విద్యుత్‌తో నడిచే వాహనాలు కాలుష్యాన్ని వెదజల్లవని, అందుకే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక రాయితీలు కల్పించి విద్యుత్ వాహనాలను విరివిగా కొనేలా ప్రోత్సాహకాలు ఇస్తున్నారని వివరించారు. ఎలక్ట్రిక్ బైక్ ల వలన ప్రమాదాలు కూడా జరగవని వెల్లడించారు.పర్యావరణం హితంతో పాటు కాలుష్య నివారణ, ముఖ్యంగా శబ్ద కాలుష్యం కూడా ఉండదన్నారు.ఇతర బైకుల లాగానే విద్యుత్ తో నడిచే బైకులు కూడా దృఢత్వం, మన్నికతో తయారు చేస్తున్నారని, ఆయా బైకులను బట్టి ఒకసారి ఛార్జింగ్ చేస్తే 250 కిలోమీటర్లు ఏక బిగిన ప్రయాణించవచ్చని ఆమె వెల్లడించారు. ఇప్పటికే తెలంగాణ వ్యాప్తంగా ఎలక్ట్రికల్ బైక్ లకు ఆదరణ రోజురోజుకు పెరుగుతుందని, తమ సంస్థ 20 కి పైగా మోడల్స్ లో ఎలక్ట్రికల్ బైక్‌లను అందిస్తుందని, రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా పట్టణ మండల కేంద్రాల్లో తమ సంస్థ ద్వారా కొత్త షోరూంలు పెట్టడం జరుగుతుందని, దీని ద్వారా అనేకమందికి ఉపాధి కూడా లభిస్తుందని చెప్పారు. ప్రతివారు కూడా కాలుష్యాన్ని తగ్గించడానికి, పర్యావరణాన్ని కాపాడుకోవడానికి, ఆర్థికంగా ఆదా చేసుకోవడానికి ప్రమాద రహితంగా జీవించడానికి విద్యుత్‌తో నడిచే టూవీలర్లను ఎక్కువ సంఖ్యలో కొనుగోలు చేయాలని సంగీత కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎస్ ఎస్ మోటార్స్ ఈకో స్పోర్ట్స్ ఫౌండర్ లీడర్ ఎస్ రవికుమార్, సూర్యాపేట షోరూం ప్రభుదేవా ఎంటర్ప్రైజెస్ అధినేత నకిరేకంటి సైదులు గౌడ్, సేల్స్ మేనేజర్లు, సేల్స్ టీం, బిజినెస్ పార్ట్నర్స్ కారింగుల లింగయ్య, చెరుకుపల్లి శ్రీను, నాగరాజు, కృష్ణ, దున్న శ్యామ్, రాపర్తి వెంకన్న, గోపీచంద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-చింతపల్లి

చింతపల్లి మండలంలోని పోలేపల్లి రాంనగర్ కురుమేడు గొల్లపల్లి, తదితర గ్రామపంచాయతీ కార్యాలయాలలో గ్యారెంటీల దరఖాస్తులను బుధవారం స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రాజు, సర్పంచ్ కాసోజు బ్రహ్మాచారి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు అంగన్వాడీ టీచర్లు ఉన్నారు.



ఏడాదిలో 2లక్షల ఉద్యోగాలు

- ఎమ్మెల్యే వేముల వీరేశం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

ఏడాదిలోపు 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని నకరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని బ్రాహ్మణ వెల్లంల గ్రామంలో జరిగిన అభయహస్తం గ్రావమ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. నియామకాల క్యాలండర్ ప్రకారం ఉద్యోగాల భర్తీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు మొదలెట్టిందని చెప్పారు. అలాగే రాష్ట్ర మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్వగ్రామం బ్రాహ్మణ వెల్లంలలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి ఇస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ గుండగోని యాదగిరిగౌడ్, మండల వ్యవసాయ అధికారి ఎడవల్లి గిరి ప్రసాద్, ట్రాన్స్‌కో అసిస్టెంట్ ఇంజనీర్ కె చంద్రశేఖర రావు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ అరుణ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బత్తుల ఉషయ్య, తదితరులు పాల్గొన్నారు. జనవరి మూడో తేదీ వరకు మండలంలోని 20 గ్రామాల్లో 9354 దరఖాస్తులను స్వీకరించినట్లు ఎంపీడీవో గుండగోని యాదగిరిగౌడ్ పేర్కొన్నారు. బుధవారం 20 గ్రామాల్లో3 వేల 367 దరఖాస్తులు స్వీకరించినట్లు చెప్పారు. రేషన్‌కార్డు కొరకు ఇప్పటివరకు 1864 దరఖాస్తులు అదనంగా వచ్చినయని చెప్పారు.



ఆటో డ్రైవర్లకు జీవన భృతి ప్రకటించాలి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మహిళలకు ఉచిత బస్సుప్రయాణం పథకం ద్వారా ఆటో డ్రైవర్లు తమ జీవన భృతిని కోల్పోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తూ బుధవారం నార్కట్‌పల్లి పట్టణంలో అమ్మనబోలు చౌరస్తా నుంచి తాసిల్దార్ కార్యాలయం వరకు ఆటోలతో నిరసన ర్యాలీ, బస్టాండ్ సెంటర్లో ధర్నా నిర్వహించారు. ఆటో యూనియన్ మండల అధ్యక్షులు బింగి జానయ్య మాట్లాడుతూ ప్రజాసంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రవేశపెట్టడం అభినందనీయం అయినప్పటికీ ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్న తమవృత్తి ప్రమాదంలో పడిందని, రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు జీవన భృతి కల్పించాలని కోరారు. మండల వ్యాప్తంగా 1800 మంది ఆటో డ్రైవర్ల కుటుంబాలు రోడ్డు మీద పడుతున్నాయ ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని ప్రజలుకోరి తెచ్చుకున్న ప్రభుత్వంలో తమ వృత్తి కోల్పోకుండా రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ ధర్నాలో ఉయ్యాల శ్రవణ్, మునుకుంట్ల గణేష్, కర్ణాకర్, మారయ్య, ఖమ్మంపాటి పరమేష్, లింగాల రమేష్, బలెం లమల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



ఉపాధి హామీ చట్టాన్ని రక్షించుకుందాం

- అఖిల భారత వ్యకాస జాతీయ కౌన్సిల్ సభ్యురాలు సరోజ

నవతెలంగాణ-నల్గొండటౌన్

ఉపాధి హామీ చట్టాన్ని పేదలకు దూరం చేయడానికి జరుగుతున్న కుట్రలో భాగమే ఆధార్ ప్రాతిపదికన చెల్లింపు వ్యవస్థ తీసుకురావడం అని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ కౌన్సిల్ సభ్యురాలు సరోజ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వామపక్ష పార్టీల పోరాటాల ఫలితంగా ఏర్పాటుచేసిన ఉపాధి హామీ చట్టాన్ని బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చేయడానికి కుట్రలు చేస్తుందని ఆరోపించారు. డిమాండ్ ప్రాతిపదికన గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి కల్పించే మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పట్ల మోడీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మూలంగా 10 కోట్ల మంది ఉపాధి హామీ పనులకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. ఆధార్ ప్రాతిపదిక చెల్లింపు వ్యవస్థ (ఏబిపిఎస్) డిసెంబర్ 31 తో గడువు ముగిసింది. ప్రభుత్వ లెక్కల ప్రకారం దేశవ్యాప్తంగా 25.25 కోట్ల మంది నమోదు కాగా కేవలం 14.35 కోట్ల మందికి మాత్రమే పనిచేసుకునే అర్హత కలిగి ఉన్నారని మిగతా వారు అర్హత కోల్పోయారని అన్నారు. జాబ్ కార్డు ఉన్న వారిని అర్హులు, అనర్హులు అని విభజించడంతోనే చట్టం ఉల్లంఘించడం అవుతుందని అన్నారు. ముఖ్యంగా నిరుద్యోగం వల్ల తీవ్ర ఇబ్బందుల్లో ఉన్న గ్రామీణ ప్రజానీకం ఉపాధి హామీ ఒక ఆశాకిరణంగా ఉన్నది. కానీ మోడీ ప్రభుత్వం చట్టపరమైన ఆన్లైన్ నమోదు పెట్టి అర్హత లేకుండా చేసి అక్రమంగా దాడి చేయడమేనని ఆరోపించారు.



పెన్షనర్ల సమస్యల పరిష్కారాన్ని కృషి చేస్తా

నవతెలంగాణ-ఆలేరుటౌన్

పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి తన వంతుగా కృషి చేస్తానని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. పట్టణంలోని దినేష్ గార్డెన్స్‌లో బుధవారం రోజు పెన్షనర్స్ దినోత్సవంలో రిటైర్డ్ పెన్షనర్లు నిర్వహించారు. ఈ పందకంజబంగా ఎమ్మెల్యే పాల్గొని పెన్షనర్స్‌ని సన్మానించారు. అనంతరం బీర్ల ఐలయ్యకి శుభాకాంక్షలు తెలుపుతూ పెన్షనర్స్ పూల బొకేలు అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చిటికింది మల్లయ్య, అసోసియేట్ అధ్యక్షులు దామోదర్, ఉపాధ్యక్షులు ఆలేటి యాదగిరి, ఆర్గనైజింగ్ కార్యదర్శి తోట మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.





అట్టడుగు ప్రజల అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తాం

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

అట్టడుగు ప్రజల అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తామని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య తెలిపారు. బుధవారం పట్టణంలోని 12వ వార్డులో ప్రజా పాలన గ్రామ సభ లో పాల్గొన్నారు.అభయ హస్తం గ్యారెంటీ దరఖాస్తులను ప్రజల వద్దనుండి సేకరించే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వం నుండి నిధులు తీసుకువచ్చి యాదగిరిగుట్ట పట్టణం అభివృద్ధి చేస్తామని తెలిపారు.అట్టడుగువారిని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ఈ ప్రభుత్వ పని చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సుధ హేమేందర్‌గౌడ్, వైస్ చైర్మెన్ కాటం రాజు మున్సిపల్ కౌన్సిలర్లు బబ్బూరి మౌనికశ్రీధర్, గుండ్లపల్లి వాణి భరత్, కో-ఆప్షన్ సభ్యులు పేరబోయిన పెంటయ్య అధికారులు స్పెషల్ ఆఫీసర్ నాగలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ అజయ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

అంతర్జాతీయ కరాటే పోటీల్లో దేవరకొండ విజయం

- అండర్-12 విభాగంలో గ్రాండ్ చాంపియన్‌షిప్ ట్రోఫీ కైవసం

నవతెలంగాణ-దేవరకొండ

ఢిల్లీ (ఆగ్రా)చాణక్య హెూటల్‌లో డిసెంబర్ 31వ తేదీన జరిగిన అంతర్జాతీయ స్థాయి కరాటే పోటీలలో దేవరకొండ ఆయుష్ కరాటే అకాడమీ విద్యార్థులు విజయ బేరి మోగించారు. నేపాల్, శ్రీలంక, బాంగ్లాదేశ్, కేరళ, తమిళనాడు, పంజాబ్, జార్ఖండ్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్‌లు పోటీలో పాల్గొనగా తెలంగాణ (దేవరకొండ అయుష్ కరాటే అకాడమీ)విద్యార్థులు అండర్-12 ఇయర్స్ ఫైటింగ్ విభాగంలో గ్రాండ్ చంపియన్షిప్ ట్రోఫీ ని కైవసం చేసుకున్నారు.విజేతలైన అజితేశ్వర్(కట విభాగంలో గోల్డ్, ఫైటింగ్ విభాగంలో సిల్వర్ మేడల్), మౌనేష్(కట విభాగంలో గోల్డ్, ఫైటింగ్ విభాగంలో సిల్వర్ మేడల్), అఖిల్(ఫైటింగ్ విభాగంలో గోల్డ్ మెడల్), పున్న శ్రీజన్ (కట విభాగంలో సిల్వర్, ఫైటింగ్ విభాగంలో బ్రంజ్ మేడల్),లను మెడల్స్ మరియు ట్రోఫీని అందుకున్నారు . మాస్టర్ చైతన్య చేతుల మీదుగా ఆర్గనైజర్ నిర్మల్ గోస్వామి, సుర్జీత్ చారి పిల్లలకు అందించారు.విజేతలైన విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలకు ఉత్తమ్మ శిక్షణ ఇచ్చి చిన్నారులను అంతర్జాతీయ స్థాయి వరకు తలపడేట్లు మనోధైర్యాని పెంచి, పిల్లలకు ఎంతో జాగ్రత్త వహించి తమ పిల్లలను ప్రోత్సహిస్తున్న మాస్టర్ చైతన్యను అభినందించారు.



ఆరు గ్యారెంటీ పథకాలను ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

చౌటుప్పల్ మండలం పంతంగి కొయ్యలగూడెం గ్రామాలలో అభయ హస్తం ప్రజా పాలన ద్వారా ఆరు గ్యారెంటీ సంక్షేమ పథకాల దరఖాస్తులను బుధవారం స్వీకరించారు. పంతంగి గ్రామంలో సర్పంచ్ బాతరాజు సత్యం కొయ్యలగూడెంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి సందీప్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ ఉపాధ్యక్షులు ఉప్పు భద్రయ్య మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు బోయ ఇందిర జెల్లా ఈశ్వరమ్మవెంకటేశం ఉపసర్పంచ్ బోయ లింగస్వామి తహసిల్దార్ హరికృష్ణ, మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు ఏఈ సత్యనారాయణ ఆర్ఐ సుధాకర్ రావు ఎస్సై యాదగిరి పంచాయతీ కార్యదర్శి చింతల శ్రీకాంత్ పాల్గొన్నారు.



నేడు మండల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-పెద్దఅడిశర్లపల్లి

మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యలంలోని సమావేశ మందిరంలో ఎంపీపీ వంగాల ప్రతాప రెడ్డి అధ్యక్షతన గురువారం ఉదయం 10:30 గంటలకు సర్వసభ్య సమావేశం నిర్వహించ పడుతుందని మండలాభివృద్ధి అధికారిణి అజ్మీరా దేవికా బుదవారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజా ప్రతినిధులు,సంబంధిత అధికారులు సరైన సమాచారంతో సకాలంలో హజరుకావాలన్నారు.



మహిళలకు వరం..మహాలక్ష్మి పథకం

- కలెక్టర్ ఎస్. వెంకట్రావు

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

మహిళకు మహాలక్ష్మి పథకం ఒక వరమని జిల్లాలో ఉచిత ఆర్.టి.సి ప్రయాణం మహిళలు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకుంటున్నారని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ అన్నారు.బుధవారం నేరుడుచర్ల ప్రజాపాలన గ్రామసభ కు వేలుతు మార్గ మధ్యలో సూర్యాపేట నుండి మిర్యాలగూడెం వెళ్తున్న టిస్ ఆర్టీసి బస్‌లో కలెక్టర్ ప్రయాణం చేసి మహిళలను పలకరించి ప్రభుత్వ పథకాలు వివరించారు. ప్రభుత్వం మహిళ సాధికారతకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని ప్రభుత్వం ఏర్పాటైన 48 గంటల్లో మొదట మహాలక్ష్మి పథకంలో మహిళలకు ఉచిత ఆర్.టిసి ప్రయాణం, రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం పరిమితిని రూ. 10 లక్షల పెంచడం జరిగిందని, అర్హులైన ప్రజలకు అభయ హస్తం పథకాలు అందుతాయని అన్నారు. జిల్లాలో ఉచిత ప్రయాణానికి ముందు ఆర్.టి.సి లో. రోజుకు 51 500 వరకు ఉంటూ 40 శాతం మహిళలు ప్రయాణం ఉండేదని ఆర్టీసీ ఉచిత ప్రయాణంలో ప్రస్తుతం 75500 మంది ప్రయనిస్తున్నారని ఇందులో భాగంగా జిల్లాలో మహిళలు 60 శాతం బస్ ప్రయాణం వినియోగించుకుటున్నారని ఈ సందర్భంగా తెలిపారు.

ఆరూరి నరసింహకు నివాళులర్పించిన సీపీఐ(ఎం) నాయకులు

నవతెలంగాణ-చిట్యాలటౌన్

సీపీఐ(ఎం) సానుభూతిపరులు అరూరి నరసింహ అనారోగ్యంతో మృతి చెందగా వారికి సీపీఐ(ఎం) పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు బొంతల చంద్రారెడ్డి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ మాట్లాడుతూ ఆరూరి నరసింహ సిపిఎం సానుభూతిపరులుగా కొనసాగే వారు వారి కుమారులు కూడా సిపిఎం పార్టీ గ్రామ శాఖ నాయకులుగా పనిచేస్తున్నారు వారి కుటుంబం మొత్తం సిపిఎం పార్టీ అభివృద్ధికి తోడ్పడిందన్నారు అనారోగ్యానికి గురై నరసింహ మరణించడం సిపిఎం పార్టీకి లోటు అన్నారు వారి కుటుంబానికి సిపిఎం పార్టీ అండగా ఉంటుందన్నారు ఈ కార్యక్రమంలో వారి కుమారులు ఆరూరి దుర్గయ్య ,యాదయ్య, సిపిఎం పార్టీ జిల్లా నాయకులు అవిశెట్టి శంకరయ్య, మల్లం మహేష్ ,మండల కార్యదర్శి ఆరూరి శీను, ఎంపీటీసీ దేశ బోయిన స్వరూప ,మాజీ ఎంపీటీసీ నెళికంటి నరసింహ, నాతి వెంకట్రామయ్య, గ్రామ కార్యదర్శి పంది నరేష్ ,పోలగోని సత్తయ్య, ఆరూరి నరసింహ, చిర్రగోని లింగయ్య, బొడ్డుపల్లి శ్రీను, గడ్డం నర్సిరెడ్డి, నాతి కిరణ్, బుచ్చిరెడ్డి, మేడి కృష్ణ, ధనంజయ, గోలి సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

విశ్వకర్మ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-తిరుమలగిరి

కేంద్ర ప్రభుత్వం దేశంలో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకాన్ని చేతివృత్తుల వారి సంక్షేమం కోసం చేపట్టిన ఈ పథకాన్ని అందరూ కూడా ఉపయోగించుకొని లబ్ది పొందాలని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన తుంగతుర్తి నియోజకవర్గం కోఆర్డినేటర్ వై. దీన్ దయాళ్ కోరారు. శుక్రవారం తిరుమలగిరిలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన కింద చేతివృత్తుల దారుల కోసం కమ్మరి, కుమ్మరి, వడ్రంగి, టైలరింగ్ తన చేతి వృత్తులకు సంబంధించి దరఖాస్తులు కంప్యూటర్ సెంటర్ ద్వారా చేసుకోవాలన్నారు.ఎంపికైన వారికి చేసుకున్న వారిలో నాలుగు రోజులపాటు భోజన వసతితో కూడిన శిక్షణ కార్యక్రమం ఉంటుందన్నారు.వారికి ప్రతిరోజు 500 రూపాయల చొప్పున ప్రతిఫలంగా ఇస్తారని, అంతేగాక 15 వేల రూపాయల విలువైన ఇతర సామగ్రిని ఉచితంగా ఇస్తామన్నారు.

సావిత్రిబాయిపూలే జయంతి

నవతెలంగాణ-తుంగతుర్తి

ఆడపిల్లల చదువుల కోసం నిరంతరం పాటుపడిన మహిళా చైతన్య మూర్తి సావిత్రిబాయిపూలే అని తుంగతుర్తి గిరిజన సంక్షేమ బాలికల గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ నీలారాణి అన్నారు. సావిత్రిబాయిఫూలే 193వ జయంతి సందర్భంగా కళాశాలలో వారి చిత్రపటానికి పూలమాలలేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో


తిరుమలగిరిలో..

జోత్స్న, పరిమళ, రమాదేవి ,ప్రవళిక ,వేణుగోపాల్, లావణ్య ,విజేత ,రజిని ,స్వరూప ,ప్రమీల, వసంత, స్వప్న రాణి ,నాగరాణి ,భవాని ,సరిత ,స్వాతి తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి: తిరుమలగిరి మండలపరిధిలోని శ్రీ రాఘవేంద్ర జూనియర్ కళాశాలలో సావిత్రిబాయిపూలే జయంతి నిర్వహించారు.ఈ సందర్భంగా ఆ కళాశాల ప్రిన్సిపాల్ నెల్లుట్ల రాజు సావిత్రిబాయిపూలే చిత్రపటానికి పూలమాలలేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ తీగుళ్ల శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ సంగేపాక ప్రభాకర్, అధ్యాపకులు వీరన్న, యాకన్న, శంకర్, వేమన,విద్యార్థులు పాల్గొన్నారు.

అధికారులు సమన్వయంతో పనిచేయాలి

- జిల్లా ఇన్చార్జి కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



రానున్న పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా పోలీస్,రెవెన్యూ ఎక్సైజ్, రవాణా, వాణిజ్య పన్నుల శాఖ, ఇన్ కమ్ టాక్స్ శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ అధికారులను ఆదేశించారు.బుధవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం చాంబర్‌లో పోలీస్,రెవెన్యూ, ఎక్సైజ్,రవాణా,వాణిజ్య పన్నుల శాఖ,ఇన్ కమ్ టాక్స్ శాఖల అధికారులతో కలిసి జిల్లా ఇంటలిజెన్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాబోయే పార్లమెంట్ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించడానికి పక్కా ప్రణాళికతో పని చేయాలన్నారు. ఆంధ్ర రాష్ట్రం తో సరిహద్దు గా ఉన్న మిర్యాలగూడ ను ఎక్స్పెండి చర్ సెన్సిటివ్ గా గుర్తించాలని అన్ని శాఖల అధికారులు చర్చించి ఎన్నికల కమిషన్ కు ప్రతి పాదనలు పంపించాలని నిర్ణయించారు.ఎన్నికల షెడ్యూల్ వచ్చిన అనంతరం చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసి గట్టి నిఘా ఉంచాలని, అక్రమ మద్యం నియంత్రణ అనేక అంశాలపై చర్చించి ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. అదే విధంగా సరిహద్దు జిల్లా పాలన అధికారులతో కూడా సమన్వయం చేసుకోవాలని అధికారులను కోరారు. అసెంబ్లీ నియోజకవర్గాల వారిగా పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ కొరకు అవసరమైన అన్ని చర్యలను చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జె. శ్రీనివాస్, ఆర్డివోలు, పోలీస్, ఎక్సైజ్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

అర్హులైన పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోవాలి



- ఫిబ్రవరి 6 వరకు ఓటర్ల నమోదు
- ఏప్రిల్ 4 నాటికి తుది ఓటర్ల జాబితా
- ఆదనవు కలెక్టర్ రెవెన్యూ వెంకటరెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాల పట్టభద్రుల శాసనమండలి స్థానానికి ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో జిల్లాలో అర్హులైన పట్టభద్రులు ఓటరు నమోదు చేసుకోవాలని అదనపు కలెక్టర్ ఏ. వెంకట రెడ్డి అన్నారు. బుధవారం కలెక్టరేట్ నందు పట్టభద్రుల ఎం.ఎల్.సి ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసిన సందర్భంగా అర్హులైన పట్టభద్రులు ఫామ్ 18 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఆదిశగా రాజకీయ పార్టీల ప్రతినిధులు తమవంతు నమోదు ప్రక్రియలో కృషి చేయాలని అన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సి ఎన్నిక షెడ్యూల్ వివరాలు ఈ విదంగా ఉన్నాయి. ఓటు నమోదు దరఖాస్తుల స్వీకరణ చివరి తేదీ 6.2.2024, ముసాయిదా ఓటర్ల జాబితా ప్రకటన తేదీ 24.2.2024, అభ్యంతరాల స్వీకరణ తేదీ 24.2.2024 నుండి 14.3.2024 వరకు అలాగే అభ్యంతరాల పరిష్కారం 29.3.2024 తదుపరి తదుపరి ఓటర్ల తుది జాబితా తేదీ.4.4.2024 న ఉంటుందని తెలిపారు. ఫిబ్రవరి 6వరకు దరఖాస్తుల స్వీకరణ అవకాశం కల్పించారని అలాగే ఓటు నమోదుకు ఆన్లైన్ ప్రక్రియ కూడా ఎన్నికల కమిషన్ కల్పించిందని పేర్కొన్నారు. జిల్లాలో నవంబర్ 1, 2023 నాటికి డిగ్రీ పూర్తయి మూడేండ్లు నిండిన వారందరూ దర ఖాస్తు చేసుకోవచ్చని అలాగే ఏదైనా యూనివర్సిటీ నుండి డిగ్రీ ఉత్తీర్ణతై ఉండాలని అన్నారు. జిల్లాలో పట్టభద్రుల ఎన్నికల నిర్వహణ సందర్భంగా రాజకీయ ప్రతినిధులు పూర్తి సహాయ సహకారం అందించాలని అన్నారు. ఈ సమ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నుండి చకిలం రాజేశ్వర రావు, బి.ఆర్.ఎస్. సవరాల సత్యానారాయణ, బి.జే.పి అబిడ్, సి.పి.ఎం నుండి కోటా గోపి, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకోండి

నవతెలంగాణ-కోదాడరూరల్

అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాల్లో భాగంగా దరఖాస్తులు చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరనాయక్ అన్నారు.బుధవారం ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 21వ వార్డు లో స్థానిక కౌన్సిలర్ కట్టే బోయిన జ్యోతి శ్రీనివాస్ యాదవ్ తో కలిసి దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని అధికారులతో కలిసి ప్రారంభించారు. దరఖాస్తులు ఎవరైనా అమ్మినట్టు తెలిస్తే వారిపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కట్టేబోయిన జ్యోతి, శ్రీనివాస్‌యాదవ్, విద్యుత్ ఏఈ మల్లెల శ్రీనివాస్, మున్సిపల్ మేనేజర్ రాబిన్, ఆర్వో విజయేందర్‌రెడ్డి, సూర్య కళ,ప్రతాపరెడ్డి తదితరులుఔ పాల్గొన్నారు.

నాగారం: 6 గ్యారంటీలు పొందాలంటే ప్రతి ఒక్కరు ప్రజా పాలనకు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీపీ కూరము మని వెంకన్న అన్నారు.మండలపరిధిలోని పసునూరు గ్రామంలో ఏర్పాటుచేసిన ప్రజా పాలన దరఖాస్తుల పంపిణీ కార్యక్రమంలో మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జి శోభారాణి సర్పంచ్ వేల్పుల సాలయ్య ఎంపీటీసీ ఏగురి మంజుల, ఉపసర్పంచ్ మల్లెపాక కృష్ణ,కాంగ్రెస్ మండల అధ్యక్షులు తోడుసు లింగయ్యయాదవ్, పొదిలనరేష్,డిప్యూటీ తహసీల్దార్ షాహినిభేగం, ఏబీఎన్‌శోభారాణి, వీబీకేలు కంచరి స్వరూపం, కనకం స్నేహలత,గ్రామస్తులు మామిడి విజయ ప్రకాష్ ,చిత్తలూరివెంకటయ్య, చిత్తలూరి వెంకన్న, కుంభంలింగయ్య, మామిడి వెంకటయ్య, మామిడి ,సోమయ్య, పొదిలవెంకన్న పాల్గొన్నారు.

తిరుమలగిరి :తిరుమలగిరి మండలంలోని జలాలపురం గ్రామంలో తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొమ్ము వెంకన్న, మాజీ సర్పంచ్ దాచేపల్లి వెంకన్న పాల్గొని దరఖాస్తులు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ దాచేపల్లి వెంకన్న, నాయకులు దాచేపల్లి శ్రీను, బెట్టెం నాగేశ్వరరావు (రాజు) ముద్దసాని అంజయ్య, కర్రె వెంకన్న, చేగోని శ్రీను, కొమ్ము సోమయ్య పాల్గొన్నారు.

మోతె :పేదలకు అండగా ప్రజాపాలనతో ఆరు గ్యారంటీల్లా పథకాల అమలు చేయడం జరుగుతుందని నియోజకవర్గ ప్రత్యేక అధికారి గూడ వెంకటేశ్వర్లు అన్నారు.మండల పరిధిలోని రాఘవపురం గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమాన్ని సర్పంచ్ గుండాల గంగులు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సామ మాధవరెడ్డి ,ఎంపీడీవో హరిసింగ్‌నాయక్,డీటీ సూరయ్య, ఏఈ శాంత,ఏపీవో మహేష్,ఏఈఓ ప్రియాంక, మిషన్ భగీరథ ఏఈ మణికంఠ,గ్రామ కార్యదర్శి స్వప్న, తెలంగాణ సాంస్కృతిక కళాకారులు వేముల నరేష్ ,పల్లెల లక్ష్మణ్, గంట నాగయ్య, పి.భిక్షపతి పాల్గొన్నారు.

చివ్వెంల : ప్రజల సంక్షేమం కోసమే ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టిందని జెడ్పీ సీఈవో సురేష్, డీఎండబ్ల్యూఓ జగదీశ్వర్‌రెడ్డి, అన్నారు.తహసీల్దార్ టీం ఉండ్రు గొండ, వల్లభపురం ఎంపీడీఓ టీం ఎంజీనగర్‌తండా, రోళ్ళబండతండాలో ప్రజాపాలన గ్రామసభ కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రంగారావు, ఎంపీడీఓ లక్ష్మి, డీఈఈ శ్రీనివాస్, ఎస్సైమధు, డాక్టర్‌భవాని, వెటర్నరీ డాక్టర్ సంతోష్,ఎంపీవో గోపి, ఏపీఎం రాంబాబు,డిప్యూటీ తహసీల్దార్ ఝాన్సీ , సర్పంచులు పల్లేటి శైలజ, నాగయ్య,బుజ్జి,ఖాశీం, జీడిమెట్ల నాగలక్ష్మి లక్ష్మయ్య, ఉప సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు నాగరాజు, రామకృష్ణ, జనార్దన్, సైదులు, జానయ్య, వీరబ్రహ్మం, ఎల్లయ్య, రాజీవ్,నారాయణ,గోపాల్,బీబీసింగ్, శివ,లక్ష్మయ్య, నరహరి, వెంకన్న, అజ్జి, వెంకట్‌పాల్గొన్నారు.

తుంగతుర్తి: అర్హులందరూ ప్రజా పాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ దీపిక యుగంధర్‌రావు అన్నారు.మండలపరిధిలోని తూర్పుగూడెం, బండరామారం గ్రామాలలో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమానికి హాజరై గ్రామసభ నందు దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుజ్జ పూలమ్మ, ఉపసర్పంచ్ గుండగాని మహేందర్,ఎంపీడీవో భీమ్‌సింగ్‌నాయక్, తహసీల్దార్ యాదగిరిరెడ్డి,స్పెషల్ ఆఫీసర్లు జగ్గ నాయక్,గురువయ్య పాల్గొన్నారు.

ప్రజా భాగస్వామ్యంతోనే సుపరిపాలన

నవతెలంగాణ -రామన్నపేట

ప్రజాస్వామ్య దేశంలో ప్రజల భాగస్వామ్యంతోనే ప్రజలందరికీ సుపరిపాలన అందుతుందని స్థానిక జడ్పిటిసి పున్న లక్ష్మీ జగన్మోహన్ అన్నారు. బుధవారం మండలంలోని నీర్నేముల గ్రామంలో ప్రజాపాలన కార్యక్రమాన్ని జెడ్పీటీసీ పున్న లక్ష్మీ జగన్మోహన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ముత్యాల సుజాత రవి వైస్ ఎంపీపీ నాటు ఉపేందర్ లతో కలిసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారంటీలు అమలు చేసేందుకు శ్రీకారం చుట్టిందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అందేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి రమణి ప్రభుత్వ సందేశాన్ని చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో రామన్నపేట మండల పరిషత్తు అభివృద్ధి అధికారి గాదె జలందర్ రెడ్డి, ఎంపిఓ అంజిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి ఎదుగాని ఉపేందర్, ఉప సర్పంచ్ చల్ల అనిత సత్యప్రకాశ్, వార్డు సభ్యులు చలమల్ల గోవర్ధన్, నోముల ప్రవీణ్, సుర్వి సతీష్, చిప్పలపల్లి సత్తయ్య, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

పోరాటాల గడ్డ రేణికుంట గ్రామ సమస్యలన్నీ పరిష్కరిసా



నవతెలంగాణ-రాజాపేట

రాజాపేట మండలం రేణికుంట గ్రామానికి ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రజా పాలన కార్యక్రమునకు బుధవారం హాజరయ్యారు., ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీ విజయోత్సవ ర్యాలీతో ఘన స్వాగతం పలికారు. మొదటగా రేణికుంట మహిళలు ఆయనకు హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం దుర్గామాత దేవాలయంలో అమ్మవారికి పూల దండ వేసి, అనంతరం ర్యాలీగా బయలుదేరి స్వతంత్ర సమరయోధుడు చింతలపూరి రామిరెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం ప్రజా పాలన లో భాగంగా గ్రామ సభ కార్యక్రమంలో పాల్గొన్నారు . గ్రామ సభ కార్యక్రమంకు సర్పంచ్ అధ్యక్షత వహించడం జరిగింది. అదేవిధంగా చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న రేణికుంట నుండి పుట్టగూడం వయా నర్సాపూర్ వరకు ఉన్న రోడ్డునుపూర్తి చేయాలని ఐలయ్యనుకోరారు. రాజపేట మండలానికి మంజూరీ అయిన బీసీ రెసిడెన్షియల్ హాస్టల్ కు పక్కా భవనాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా ఈ ప్రాంతంలో నిరుద్యోగ సమస్య ఉన్నది కాబట్టి ఈ ప్రాంతంలో చేనేత పరిశ్రమ , వ్యవసాయ రంగ పరిశ్రమలు ఏర్పాటు చేసి నిరుద్యోగ సమస్యకు పరిష్కారం చూపాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ గ్రామంలో ఉన్న చాలా సమస్యలు నేను విన్నానని వాటిని తప్పకుండా పరిష్కరిస్తానని తెలిపారు. రేణికుంట - బేగంపేట మధ్యలో నిర్మిస్తున్న వాగు పై వంతెన నిర్మాణంలో జాప్యం ఉన్నదని ఆ సమస్య పరిష్కారానికి కాంట్రాక్టర్ తో చర్చించానని త్వరగా ఆ వర్క్ కంప్లీట్ అయ్యేందుకు చర్యలు చేపడతానని తెలియజేశారు. అదేవిధంగా గ్రామంలోని మహిళలు ఇక్కడి నుండి జనగామకు వెళ్లాలంటే బస్సు సౌకర్యం లేక ఇబ్బంది పడుతున్నారని తన దృష్టికి వచ్చిందని వెంటనే డిఎం తో మాట్లాడి బస్సు ఏర్పాటుకు చర్యలు చేపడతానని తెలియజేశారు. ఈ గ్రామం పోరాటాల పురిటిగడ్డ అని ఎన్నో రాజకీయ ఇబ్బందులను ఎదుర్కొన్నానని అయినప్పటికీ మంచి మెజారిటీ ఇచ్చిన గ్రామ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ఈ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు జిల్లా మంత్రులతో చర్చించి మాట్లాడి ఎక్కువ మొత్తంలో నిధులు వెచ్చిస్తానని తెలిపారు. ఎంతో అభిమానంతో మంచి మెజారిటీ ఇచ్చి గెలిపించిన గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు వికలాంగులు సదరం సర్టిఫికెట్ల విషయంలో ఇబ్బంది పడుతున్నారని వాటిని పరిష్కరిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ఈఓఓ కృష్ణారెడ్డి, ఎంపీపీ గోపగాని బాలగాని, మండల స్పెషల్ ఆఫీసర్ పద్మావతి,ఎమ్మార్వో దామోదర్, పంచాయతీరాజ్ ఏఈ పూర్ణచందర్ రావు, ఎంపీటీసీ బొద్దుల మౌనిక నగేష్ కుమార్, సర్పంచ్ బుర్ర భాగ్యమ్మ, పంచాయతీ సెక్రటరీ బిర్రు పవన్,ప్రభుత్వ అధికారులు ప్రజా ప్రతినిధులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మృతురాలు కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-ఆత్మకూర్(ఎం)

మండలం కోరటికల్ గ్రామ మాజీ సర్పంచ్ పెండెం పురుషోత్తంతల్లి చంద్రకళ బుధవారం అనారోగ్యంతో మృతిచెందారు, కె హెచ్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో రూ.5000 ఆర్థిక సాయం సర్పంచ్ కోల సత్తయ్య గౌడ్ మృతురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నరుకుడుబిందెలసైదులు లక్ష్మారెడ్డి, దారం ఆంజనేయులు గుప్తా, సోలిపురం రాంరెడ్డి,వార్డు సభ్యులు చుంచు చంద్రయ్య, శ్రీరాముల భవనాఋషి, చుంచు నాగరాజుతదితరులు పాల్గొన్నారు.

ఇరుముడితో శబరిమలై కి వెళుతున్న రాజపేట స్వాములు

నవతెలంగాణ-రాజాపేట

రాజాపేట మండల కేంద్రానికి చెందిన సంఘం మల్లేశం గురుస్వామి ఈశ్వర్ గురుస్వామి సంపత్ కన్నె స్వామి లు బుధవారం ఇరుముడి ప్రధానం చేసుకొని శబరికి బయలుదేరారు. చల్లూరు గ్రామానికి చెందిన సత్యనారాయణ, అనిల్ గురుస్వాములు రాజపేట శివాలయంలో ఇరుముడిని కట్టి పూజలు నిర్వహించారు. మొదటగా శివాలయంలో పూజలు చేసి ఇరుముడిని నెత్తిన పెట్టుకొని రాజపేట ప్రధాన వీధులలో ప్రదర్శనగా కుటుంబ సభ్యులు భక్తులతో గ్రామ పొలిమేర వద్దకు వెళ్లి అక్కడి నుండి ప్రత్యేక వాహనంలో శబరి కి బయలుదేరారు. ఈ సందర్భంగా పలువురు భక్తులు పాదపూజ చేసి పూజల్లో పాల్గొన్నారు. 41 రోజులపాటు నిత్యం భక్తిశ్రద్ధలతో అయ్యప్పస్వామి నామ స్మరణతో నిష్ఠతో ఉన్న ముగ్గురు మాలాధారణ భక్తులు శబరి మల శ్రీ స్వామి వారిని దర్శించుకుని మాల వీరమన చేసున్నట్లు చెప్పారు.

విద్యార్థులు అన్ని రంగాల్లోనూ రాణించాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. ఆలేరు పట్టణంలో బుధవారం తెలంగాణ మైనార్టీ గురుకుల పాటశాల ఏర్పాటు చేసిన సన్మాన సభలో ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు,విద్యార్థులు ఘనస్వాగతం పలికారు. విద్యార్థులు చేసిన నృత్యాలు,పలు కార్యక్రమాలు అందరిని అలరించారు.వారి కళను గుర్తించి వారికి క్యాష్ బహుమతి అందజేసారు. పాటశాలలో మౌలిక అవసరాలు కావాలని కోరగా ఫౌండేషన్ సహాయం తో ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో, ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీ పథకాల అమలకు ప్రభుత్వం కృషి చేస్తుంది

నవతెలంగాణ-ఆలేరుటౌను

ఆర్ గ్యారెంటీ పథకాల అమలుకు ప్రభుత్వం కృషి చేస్తుందని కాంగ్రెస్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. ఆలేరు మండలం శారాజి పేట టంగుటూరు గ్రామాలలో ప్రజా పాలన నిర్వహించగా ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలైన ఆరు గ్యారెంటీ పథకాల విజయవంతం కొరకు చేపట్టిన ప్రజా పాలన లో ప్రజలకి ఆమోదయోగ్యంగా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుంది అన్నారు. దరఖాస్తులు నింపే క్రమంలో తప్పులు లేకుండా చూసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో జ్ఞాన ప్రకాష్ రావు, వ టంగుటూరి శారాజీపేట గ్రామ సర్పంచులు కట్ట సమరసింహారెడ్డి బండ పద్మా పర్వతాలు, ఎమ్పిఒ ఎం.ఎ సలీం , ప్రజా ప్రతినిధులు , వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

గురుకులంలో ఐదో తరగతి కోసం ప్రవేశ దరఖాస్తులు

నవతెలంగాణ-బీబీనగర్

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి గాను ఐదో తరగతి ప్రవేశం కొరకు నాలుగో తరగతి చదువుతున్న బాలురు కానీ బాలికలు గాని ఆన్ లైన్ లో వంద రూపాయలు చెల్లించి TG CET CGG.Govt లో ఈ నెల 6వతేది వరకు దరఖాస్తు చేసుకోవాలని పాఠశాల ప్రిన్సిపాల్ కల్పన బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకోవడానికి కావలసిన ధృవపత్రలు పత్రాలు ఆధార్ కార్డు, బోనఫైడ్, కులధృవీకరణ పత్రం, పాస్ ఫోటో, మొబైల్ నెంబర్ లు తప్పనిసరిగా ఉండాలని తెలిపారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-రాజాపేట

రాజపేట మండలం చల్లూరు గ్రామానికి చెందిన కోల కరుణాకర్ తల్లీ మరణించగా బుధవారం కుటుంబానికి చల్లూరు గ్రామ శాఖ అధ్యక్షుడు భింగి కరుణాకర్ తన సహాయ నిధి నుండి 2500రూపాయాలు బుధవారం ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య చేతుల మీదుగా కోల కరుణాకర్ కు 2500 రూపాయాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమము లో గ్రామ పెద్దలు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

పొట్టిమర్రి వైన్స్ లో నగదు, మద్యం చోరీ

నవతెలంగాణ-రాజాపేట

రాజపేట మండలం పొట్టిమర్రి కూడలి వద్ద ఉన్న అరుణాచలం వైన్స్ లో నగదు, మద్యం చోరీ అయినట్లు ఎస్సై సుధాకర్ రెడ్డి తెలిపారు. బుధవారం వైన్స్ యాజమాన్యం తరపున మాధవరెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ సుధాకర్ రెడ్డి వివరాలు తెలిపారు. మంగళవారం రాత్రి 10 గంటలకు ఎప్పటిలాగే మద్యం దుకాణాన్ని మూసివేయగా బుధవారం ఉదయం షట్టర్ పగులగొట్టిన విషయాన్ని గమనించిన మాధవరెడ్డి ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. మద్యం బాటిల్లు నగదు మొత్తం విలువ 4,21,000 రూపాయలు ఉంటాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. చోరీ జరిగిన మద్యం షాపును యాదగిరిగుట్ట ఏసిపి శివరాం రెడ్డి, యాదగిరిగుట్ట రూరల్ సీఐ సురేందర్ రెడ్డి పరిశీలించారు. ప్రత్యేక క్లూస్ బృందం, డాగ్ స్క్వేడ్ బృందం కీలక ఆధారాలు సేకరించారు. వైన్స్ వద్ద ఏర్పాటుచేసిన సి.సి. ఫుటేజీని ఎస్సై సుధాకర్ రెడ్డి పోలీస్ బృందం క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సుధాకర్ రెడ్డి చెప్పారు. త్వరలో కేసును చేదించనున్నట్లు ఆయన చెప్పారు. కాగా మద్యం దుకాణంలో నాలుగు లక్షల రూపాయల నగదు ఉందని అట్టి నగదు చోరీకి గురైందని యాజమాన్యం ఫిర్యాదులో పేర్కొనడం పట్ల పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

6 గ్యారెంటీలను వినియోగించుకోవాలి

నవతెలంగాణ-నాగార్జునసాగర్

ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా 6 గ్యారంటీలను ప్రతి పేద ప్రజలు వినియోగించుకోవాలని తొమ్మిదో వార్డు కౌన్సిలర్ ఇర్ల రామకృష్ణ కోరారు. రాబోయే రోజులలో కాంగ్రెస్ ప్రభుత్వం మరెన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని దీనితో నందికొండ మున్సిపాలిటీ మరింత అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో 6వ వార్డు కౌన్సిలర్ ఆదాసు నాగరాణి విక్రమ్, నిరంజన్,వార్డు స్పెషల్ ఆఫీసర్లు, మున్సిపాలిటీ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

8న ఐటిఐ లో ప్రధానమంత్రి జాతీయ అప్రెంటిస్ మేళా

నవతెలంగాణ-భువనగిరిరూరల్

ఈ నెల 8వ తేదీన భువనగిరి ప్రభుత్వ ఐటిఐలో ప్రధానమంత్రి జాతీయ అప్రెంటిస్ మేళా నిర్వహించనున్నట్లు ఇన్చార్జి ప్రిన్సిపాల్ సుజయ్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేళాలో పలు ప్రసిద్ధి గాంచిన కంపెనీలు హాజరవుతున్నాయని తెలిపారు. అర్హులైన విద్యార్థులు తగిన సర్టిఫికెట్లతో హాజరై భవిష్యత్ కు బంగారు బాట వేసుకోవాలని కోరారు.

ఐఎన్టీయూసీ ప్రధాన కార్యదర్శిగా శ్రీను

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

మండలంలోని పుట్టపాక గ్రామానికి చెందిన చుక్క శ్రీను ఐఎన్టీయూసీ మండల ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు.బుధవారం నియామక పత్రాన్ని ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కరంటోతు ప్రజ్ఞా నాయక్, మండల అధ్యక్షులు అందజేశారు. అదేవిధంగా పుట్టపాక గ్రామ కమిటీ అధ్యక్షులుగా నడికుడి లింగయ్య ఎంపికయ్యారు.ఈ ఆకాముంక్షంలో కాంగ్రెస్ మండల కమిటీ అధ్యక్షులు ఏపూరి సతీష్ ,జిల్లా ఉపాధ్యక్షులు మండల బాలకృష్ణ, డివిజన్ ఉపాధ్యక్షులు నక్క రమేష్ ,నోముల మాధవ రెడ్డి, ఎండీ నాయిమ్ షరీఫ్ పుట్టపక గ్రామ శాఖ గజం సత్యనారాయణ ,చిలుకూరి శ్రీను, పిట్ట బిక్షపతి , గోపరాజు మల్లేష్,కొంగరి కృష్ణ, సుక్క స్వామి, శంకరయ్య, గాలయ్య ,తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ

నవతెలంగాణ-బొమ్మలరామారం

హరహర పుత్ర అయ్యప్ప స్వామి మహా పడిపూజ బొమ్మలరామారం మండలంలోని మర్యాల గ్రామంలో గూడె భరత్ కన్నె స్వామి స్వగృహంలో బుధవారం అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.తోట వెంకటేష్ గురు స్వామి ఆధ్వర్యంలో మహా పడిపూజ అంగరంగ వైభవంగా నిర్వహించారు. హరిహరి పుత్రుడు అయ్యప్ప స్వామికి అభిషేకాలతో పాటు పదునెట్టాంబడి కార్యక్రమం అంగారంగా వైభవంగా జరిగింది.గంగిశెట్టి చంద్రశేఖర్ గుప్త ఆధ్వర్యంలో భజన బృందం కార్యక్రమం భక్తులను ఎంతో ఆకట్టుకుంది. అనంతరం భక్తులకు అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గురుస్వామి మోకు మధుసూదన్ రెడ్డి,స్వాములు చీర శ్రీకాంత్, వడ్లకొండ మధు, బండ రవితేజ, ప్రభాకర్, నాగరాజ్,ఆనంద్,వడ్లకొండ అవినాష్, టిల్లు,మెరుగు తదితరు స్వాములు పాల్గొన్నారు.

ప్రజా పాలనా అందరు సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-భువనగిరిరూరల్

మండలంలోని హన్మాపూర్ గ్రామంలో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు మండలం లో అన్ని గ్రామ లో ప్రజల పాలన అన్న పిలుపు మేరకు పార్టీ మండల అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణ రెడ్డి దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో పాల్గొన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తు ప్రజలు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని ఎంపీడీఓ నరేందర్ రెడ్డికి తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లేష్ గౌడ్, ఏనుగు ధర్మ బాలరాజు, రాపాక కృష్ణ, సుధాకర్ లు పాల్గొన్నారు.